ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 15, ఆగస్టు 2022 16 పేజీలు



# అన్నదాతల అభివృద్ధి సంక్షేమమే తెలంగాణ సర్కార్ లక్ష్యం

మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్,ఎమ్మెల్యే హరిప్రియ

2లో...






## రాహుల్‌ను ప్రధాని చేయడమే లౌకికవాదుల లక్ష్యమై ఉండాలి

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

పెనుబల్లిలో ముగిసిన ఆజాదీకా గౌరవ్ యాత్ర

2లో...






## స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడపడంలో శక్తినిచ్చిన కళారూపాలు

సాంస్కృతిక, జానపద కార్యక్రమాల్లో ప్రభుత్వవిప్ రేగా

2లో...






# అన్నదాతల అభివృద్ధి, సంక్షేమమే తెలంగాణ సర్కార్ లక్ష్యం

**ఖమ్మం డిసిసిబిని రాష్ట్ర స్థాయిలో ఆదర్శంగా నిలుపుతాం**

**రైతులకు అవసరమైన విత్తనాలు,ఎరువులు,పంట రుణాలు తీసుకున్న రుణాలను చెల్లించి బ్యాంకుల అభివృద్ధికి తోడ్పాడాలి**

**కొండాయిగూడెం సోసైటీ భవనం,గోదాం ప్రారంభ కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్,ఎమ్మెల్యే హరిప్రియ**



కామేపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త: అన్నదాతల అభివృద్ధి సంక్షేమమే తెలంగాణ సర్కార్ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఇల్లందు ఎమ్మెల్యే బానోత హరిప్రియ, ఎమ్మెల్సీ తాతా మధు, డిసిసిబి చైర్మెన్ కురాకుల నాగభూషణం, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మెన్ కొండబాల కోటేశ్వరరావు అన్నారు. నాబార్డ్ స్పెషల్ రీఫైనాన్స్ స్కీమ్ ప్యాక్స్ యాజ్ ఎంఎస్‌సి కింద నూతనంగా నిర్మించిన కామేపల్లి మండలం కొండాయిగూడెం సోసైటీ కార్యాలయ భవనము, గోదాంను ఆదివారం వారు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ప్రసంగిస్తూ ఖమ్మం డిసిసిబిని రాష్ట్ర స్థాయిలోనే అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతాం అన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పంట రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలం ఉన్న చోట రైతుల సౌకర్యార్థం గోదాం లను కూడా నిర్మిస్తున్నమన్నారు. తీసుకున్న రుణాలను రైతులు దశలవారీగా చెల్లించి బ్యాంకుల అభివృద్ధికి తోడ్పాడాలని కోరారు. బ్యాంకుల సేవలను వినియోగించుకోవాలని కోరారు. స్వాతంత్ర వజ్రోత్సవాలను ఘనంగా జరుపుకో వాలని, ప్రతి ఇంటా జాతీయ పతాకంను ఎగురవేయాలని కోరారు. ఏడాది కాలంలోనే సోసైటి భవనంను, గోదాంను ప్రతిష్టాత్మాకంగా నిర్మించినందుకు సోసైటి అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావును, పాలకవర్గ సభ్యులు, సిఇవో దొడ్డాముత్తయ్యను అభినందించారు. హనుమంత రావును శాలువా కప్పి సత్కరించి ఆయన సేవలను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్యే హరిప్రియ ప్రశంసించారు. సోసైటీ భవనం ఆవరణంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. కాగా భవనం ప్రారంభంనకు విచ్చేసిన మంత్రి పువ్వాడను సోసైటి చైర్మెన్ హనుమంతరావు, పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, రైతులు శాలువా కప్పి అభినందించారు. అపూర్వ స్వాగతం పలికారు. పండితాపురం తన సొంత గ్రామంగా చూసుకుంటానని, ఈ గ్రామంతోపాటు బోడేపూడి కుటుంబంతో తనకు అత్మీయ అనుబంధం ఉందని మంత్రి పువ్వాడ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సోసైటి లో ఫర్నీచర్ కొనుగోలుకు రూ. లక్షను డిసిసిబి ద్వారా ఉచితంగా అందజేయడం జరుగుతుందని చైర్మెన్ కురాకుల తెలిపారు. ఈ కార్యక్రమంలో సోసైటి చైర్మెన్ ధనియాకుల హనుమంతరావు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, ఎంపిపి బానోత్ సునీతరాందాస్, సర్పంచ్ మూడు దుర్గాజ్యోతి, ఎంపిటిసి బోడేపూడి అనురాధ, సర్పంచ్‌లు జాటోత్ జాయ్‌లూసీ, లాకవత్ భీమానాయక్, ఎంపిడివో షేక్ సిలార్ సాహెబ్, తాహశీల్ధార్ జి.కృష్ణ, ఎంపివో జివిఎస్, ఏడిఏ ఎ.శ్రీనివాసరావు, ఎవో భూక్యా తారాదేవి, ఎపివో శ్రీరాణి, మాజీ సర్పంచ్ మూడ్ కృష్ణప్రసాద్ నాయక్, సిఇవో దొడ్డా ముత్తయ్య, గ్రామపెద్దలు బానోత్ నరసింహానాయక్, శీలం పుల్లయ్య, షేక్ ఫత్తే అహ్మద్, కీసర విష్ణువర్ధన్‌రెడ్డి, జడ్‌పిటిసి బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్, దండగల దేవేందర్, ఐతనబోయిన విఠల్‌రావు, ధనియాకుల మాధవరావు, అంబడిపూడి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడపడంలో శక్తినిచ్చిన కళారూపాలు

**- పినపాక నియోజకవర్గ ప్రత్యేక సాంస్కృతిక, జానపద కార్యక్రమాల్లో ప్రభుత్వవిప్ రేగా**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 14:



భారత స్వాతంత్ర్య ఉద్యోమాన్ని నడపడంలో కళా రూపాలు ఎంతో శక్తినిచ్చాయని, దేశ స్వాతంత్ర్య పోరాటంలో సాంస్కృతిక రంగం నిర్వహించిన పాత్ర అమోఘమైందని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం పినపాక నియోజకవర్గం మణుగూరు మండల కేంద్రంలోని హనుమాన్ ఫంక్షన్‌హాలు నందు స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా సాంస్కృతిక సారధి కళాకారులచే నిర్వహించిన ప్రత్యేక సాంస్కృతిక, జానపద కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. దేశభక్తిని, త్యాగనిరతిని జోడించి నిర్వహించిన అనేక కళాప్రదర్శనలు శాంతియుత వాతావరణంలో స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపించాయన్నారు. సాంస్కృతిక రంగానికి నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమాల్లో పాల్గొన్న అనేకమంది మహానుభావుల త్యాగాలను, వీరుల చరిత్రను కళారూపాల ద్వారా భావితరాలకు అందించి దేశభక్తిని పెంపొందించే బృహత్తర కార్యక్రమాలకు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక కృషిచేస్తుందన్నారు. తొలుత విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కళారూపాలు, జానపద నృత్యాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం సాంస్కృతిక, జానపద నృత్య కళాకారులకు ప్రభుత్వవిప్ రేగా కాంతారావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మణుగూరు తహశీల్దార్ కె.నాగరాజు, ఎంపీడీవో కె.వీరబాబు, ఎంఈవో వీరస్వామి, మున్సిపల్ కమిషనర్ కె.మాధవి, సీఐ ముత్యం రమేష్, ఎస్సై పురుషోత్తం, ఎంపీవో పి.వెంకటేశ్వరరావు, సాంస్కృతిక సారధి విభాగం కళాకారులు పాగి వెంకన్న, అర్జున్‌రావు, వెంగల కుమారి, ఉపాధ్యా యులు, విద్యార్థులు, ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌ను ప్రధాని చేయడమే లౌకికవాదుల లక్ష్యమై ఉండాలి

**బిజేపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాదానికి వ్యతిరేకంగా లౌకిక, ప్రజాస్వామిక వాదులు ఏకమవ్వాలి..**

**సంపన్నులకి ఇచ్చిన సబ్సిడీలెంత..? పేదలకు వెచ్చించిన సంక్షేమ నిధులు ఎంతనో శ్వేత పత్రం విడుదల చేయాలి..**

**ప్లానింగ్ కమీషన్ ఎత్తివేయడం దేశాభివృద్ధికి గొడ్డలిపెట్టు...**

**ఆరు రోజుల్లో 90 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేసిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క..**

**పెనుబల్లిలో ముగిసిన ఆజాదీకా గౌరవ్ యాత్ర...**

పెనుబల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త :: మతోన్మాదుల నుంచి దేశాన్ని రక్షించడానికి కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధిని ప్రధానిని చేయడమే లౌకిక, ప్రజాస్వామ్య వాదుల లక్ష్యమై ఉండాలని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకుని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన ఆజాదీ కా గౌరవ్ యాత్ర ఆరవ రోజు సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలంలోని ఖాన్‌ఖాన్‌పేట నుంచి కల్లూరు క్రాస్ రోడ్, ఆర్‌కె. పురం, టేకులపల్లి, పెనుబల్లి మండల కేంద్రం వరకు కొనసాగింది. కూసుమంచి నుంచి ప్రారంభమైన పాదయాత్ర ఆరు రోజుల్లో 90 కిలోమీటర్ల మేరా పూర్తి చేసుకుంది. మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్‌తో కలిసి ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రజలను ఉద్దేశించి భట్టి మాట్లాడారు. దేశంలో బిజేపి, ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్న మతోన్మాదానికి లౌకికవాదులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. బిజేపి వ్యతిరేక శక్తులు రాహుల్‌గాంధిని ప్రధానమంత్రిని చేయడం లౌకిక వాదాన్ని బలోపేతం చేయడమే అవుతుందన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం సమతాభావాన్ని జాతీయోధ్యమ సంగ్రామ స్ఫూర్తిని 75వ స్వాతంత్ర్యం వజ్రోత్సవాలను పురస్కరించుకొని దేశంలో నిలబెట్టుకోవాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన జాతిపిత మహాత్మాగాంధిని పట్టపగలు దారుణంగా హత్య చేసిన ఆర్ఎస్ఎస్ భావాజలం కలిగిన గాడ్సే బిజేపి నేతలకు నాయకుడని కొనియాడడం దేశ ద్రోహం కాదా అన్ని ప్రశ్నించారు. దేశంలో జాతీయ వాదం, లౌకిక వాదం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడటం జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌తోనే సాధ్యం అవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ వ్యవస్థలను బిజేపి కూల్చి వేస్తుందని మండిపడ్డారు. ప్లానింగ్ కమీషన్‌ను ఎత్తివేయడం, పంచవర్ష ప్రణాళికలు లేకుండా చేయడం, దేశాభివృద్ధికి మోడి వ్యతిరేకి అనడానికి ఇంతకంటే ఏమి నిదర్శనం కావాలాన్నరు. సిబిఐ, ఐటి, ఈడి వ్యవస్థలను ప్రశ్నించే గొంతులను, ప్రతిపక్షాలను అణగదొక్కడానికి భారతీయ జనతాపార్టి తన రాజకీయ అవసరాల కోసం వాడుకుంటుందని విమర్శించారు. ఎయిర్ ఇండియాను ఇప్పటికే అమ్మివేసిన బిజేపి భారతీయ రైల్వేను ప్రైవేట్‌పరం చేయడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. వేల కోట్ల విలువైన బొగ్గు గనులను ప్రైవేట్ పేరిట బహుళజాతి సంస్థలకు దారా దత్తం చేయడానికి మోడి సర్కార్ యోచిస్తుందన్నారు. గరీబి హఠావో నినాదం తీసుకువచ్చి దేశంలో పేదరిక నిర్మూలనకై కూడు, గూడు, గుడ్డలో భాగంగా దేశంలోని నిరుపేదలు మూడు పూటలా కడుపునిండా అన్నం తినడానికి కాంగ్రెస్ పారీట తీసుకొచ్చిన రేషన్ దుకాణాలను ఎత్తివేసే సమయం ఆసన్నమైందన్నారు. కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం బహుళజాతి సంస్థలకు, వ్యాపార దిగ్గజాలకు, పారిశ్రామిక వేత్తలకు అధికారంలోకి వచ్చిన ఈ 8 సంవత్సరాల కాలంలో కేంద్రంలోని ఈ ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీలు, రాయితీలు ఎంత..? పేదల బతుకుదెరువు కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు వెచ్చించిన ఖర్చు ఎంతనో లెక్కలతో సహా మోడి సర్కార్ శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గాంధీ సిద్ధాంతమే ఈ దేశానికి శ్రీరామరక్ష అని గాంధీజంను ప్రచారం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కల్లూరు కాంగ్రెస్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



**భట్టి పాదయాత్రకు విహెచ్. సంఘీభావం...**

75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకుని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్‌లు చేపట్టిన ఆజాదీ కా గౌరవ్ యాత్ర ఆరవ రోజు సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలంలోని ఖాన్‌ఖాన్‌పేట నుంచి కల్లూరు క్రాస్ రోడ్, ఆర్‌కె. పురం, టేకులపల్లి, పెనుబల్లి మండల కేంద్రం వరకు కొనసాగింది. టేకులపల్లి వద్దకు పాదయాత్ర చేరుకున్న సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు విహెచ్. హనుమంతరావు భట్టి పాదయాత్రకు స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు.

**బోనాలతో మహిళల స్వాగతం...**

టేకులపల్లి గ్రామానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకుని భట్టి పాదయాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. పాదయాత్రలో అడుగులో అడుగులు వేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు.




# స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిద్దాం

**- మణుగూరు ఏరియా పీకేఓసీ**

**పీవో తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు14:*

స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేసి ప్రోత్సహించాలని తద్వారా దేశ పురోగతిలో భాగస్వాములు కావాలని మణుగూరు ఏరియా పీకేఓసీ ప్రాజెక్టు అధికారి తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్ అన్నారు. ఆయన ఆదివారం 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా పీకేఓసీ-2 ఆవరణలో మేనేజర్ దండమూడి రాంబాబు, గుర్తింపు సంఘం నాయకులు షేక్ అబ్దుల్ రవూఫ్‌లతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ అవసరాల కోసం బొగ్గు నుంచి సబ్బు దాకా విదేశాల నుంచి మనం దిగుమతి చేసుకుంటున్నామని మానవ వనరులను సద్వినియోగం చేసుకుంటూనే ఖనిజ వనరుల ఉత్పత్తులు కూడా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. బొగ్గుతోపాటు వ్యవసాయ ఉత్పత్తులు, నిత్యావసర వస్తువులు కూడా



విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి భారతదేశం ఎదిగినప్పుడే దేశపురోగతి సాధ్యం అవుతుందని, ఈ బాధ్యత యువతరం భుజస్కందాలపై ఉందని ఆయన పేర్కొన్నారు. పొదుపు పాటించడం అంటే వాటిని ఉత్పత్తి చేసినట్లేనని, కొత్త ఆపరేటర్లు ఇంధన పొదుపుపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. అనంతరం జాతీయ పతాకాలు చేతబూని ఉద్యోగులతో కలిసి ర్యాలీలో పాల్గొని మేరా భారత్ మహాన్ నినాధాలతో ఉద్యోగులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో పీకేఓసీ సీనియర్ పీవో ఎండీ.మదార్‌సాహెబ్, బ్లాస్టింగ్ ఇన్‌చార్జి మధుసూదన్, బీరిలే షిఫ్ట ఇన్‌చార్జి అప్పారావు, సేఠ్‌రామ్, భరత్‌చంద్ర, సూపర్వైజర్లు సుధాకర్‌బాబు, సాంబశివరావు, రాజేశ్వరరావు, శివప్రసాద్, అశోక్, కార్తీక్, ముజాహిద్, మధు, యాదగిరి, గుర్తింపు సంఘం నాయకులు పూనెం కాంతారావు, కొడుకుల సత్యనారాయణ, చెరుకు వెంకటేశ్వర్లు, అన్నే ఆంజనేయులు, కె.ఉపేందర్, జె.రాము తదితరులు పాల్గొన్నారు.

## 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముస్తాబైన వేదికలు

*అశ్వాపురం,ఆగష్టు14,ప్రభాతవార్త.*




స్వాతంత్ర్య వజ్రోత్సవాల వేడుకలలో భాగంగా ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపడుతున్న మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పంద్రాగష్టు వేడుకలకు వేదికలను ముస్తాబు చేస్తున్నారు. తహశీల్దార్ కార్యాలయం, మండల పరిషత్, మండల మహిళా సమాఖ్య, పోలీస్‌స్టేషన్, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం, టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలలో, 24గ్రామ పంచాయితీ కార్యాలయాలలో, అశ్వాపురం, నెల్లిపాక ప్రాధమిక వ్యవసాయ సహకారసంఘం కార్యాలయాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ పతాకావిష్కరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తుఫాను ప్రభావంతో శనివారం రాత్రినుండి వర్షం కురుస్తోంది. వాతావరణం అనుకూలిస్తే మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు అంగరంగవైభవంగా జరుగనున్నాయి. గౌతమీనగర్ గేటుపై విద్యుత్ లైట్లతో ఏర్పాటుచేసిన జాతీయపతాకం హైలెట్‌గా నిలిచింది.

## గుడ్‌మార్నింగ్ అమెర్దా కార్యక్రమం విజయవంతం

*అశ్వాపురం,ఆగష్టు14,ప్రభాతవార్త.*



ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాలమేరకు, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ సూచనలతో ఆదివారం టీఆర్ఎస్ పార్టీ నాయకులు చేపట్టిన గుడ్‌మార్నింగ్ అమెర్దా కార్యక్రమం విజయవంతమైంది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మోదుగు వంశీ, ప్రధాన కార్యదర్శి ఇరుగు నాగరాజు ఆధ్వర్యంలో గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అందులోభాగంగా ఎస్సీ కాలనీలో కొన్ని గృహాలను తాకుతూ 11కెవి విద్యుత్ సరఫరా జరుగుతుందని కాలనీవాసులు తెలుపగా, సానుకూలంగా స్పందించిన వార్డుసభ్యురాలు ఇరుగు లత సమస్యను రేగా దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులను పరామర్శించారు. సభ్యులు కోటయ్య, మచ్చా శంకర్, మల్లేశ్, రమణయ్య, మేకల సతీష్, నల్లగట్ల రాములు, రాంబాబు, రమేష్, నర్సింహారావు, యెడెల్లి ప్రణయ్, నరేంద్ర, సరస్వతి, అలివేలు, పాపమ్మ, లక్ష్మి, వెంకటనర్సమ్మ, లలిత, మాధవి, తులసమ్మ, స్వరూప పాల్గొన్నారు.

## కొన్నె జడ్పీలో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

బచ్చన్నపేట, ఆగస్టు14, ప్రభాతవార్త:



మండలంలోని కొన్నె జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాలకు చెందిన 1997-98 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం హైస్కూల్ ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 80మంది విద్యార్థులు పాల్గొని గురువులను సన్మానించారు. అనంతరం వారి అలనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని సంతోషం వ్యక్తంచేశారు.

## ప్రాణాలు పోతేగాని ప్రజలను పట్టించుకోరా

**సయ్యద్ ఇక్బాల్‌హుస్సేన్**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కరకగూడెంలోని సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ నివాసంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. శనివారం పినపాక మండలంలో ఏడూళ్ళ బయ్యారం క్రాస్‌రోడ్డు వద్ద వజ్రోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో సమారు రెండు గంటల పాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఆ సమయంలో అనారోగ్యంతో ఉన్న ములుగు జిల్లాకు చెందిన ఓ వ్యక్తిని ఆర్టీసీ బస్సులో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తిసుకొని వేళుతున్నారు. ఈ క్రమంలో పేషంటు వెంటఉన్న మహిళ తనతో ఉన్న వ్యక్తికి ఆరోగ్య బాగోలేదు సమయానికి వైద్యం అందక పోతే ప్రాణం దక్కదని ప్రభుత్వ విప్ రేగా కాంతారావును ప్రాదేయ పడిన వినిపించుకోకపోవడమే కాక అమె పట్లు దరుసుగా ప్రవర్తించారని ఆయన ఆరోపించారు. ప్రజలకు సమస్య వస్తే ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిదులకు చెప్పుకుంటారు ప్రజా ప్రతినిధులే పట్టించుకోక పోతే ఇంకెవరికి చెప్పాలని ఆయన ఆవేధన వ్యక్త చేశారు. ఇలాంటి పరిస్థితి పునరావృత్తం కాకుండా చూడాల్సిన భాద్యత అధికారలు పై ఉందని అన్నారు.

## కమణీయం రమణీయం .. రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## వజ్రోత్సవ వేడుకల్లో కాలనీ వాసుల ర్యాలీ

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 14, ప్రభాతవార్త:



స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకల సందర్భంగా రామకృష్ణ కాలనీ, మంగా నిలయం అపార్ట్‌మెంట్ వాసులందరు కూడా ఆదివారం సామూహిక జాతీయ గీతాలాపన నిర్వహించారు. అనంతరం కాలనీలో జాతీయపతాకాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ ప్రెసిడెంట్ నరసింగరావు, సెక్రటరీ రాజ్‌కుమార్, కోశాధిపతి సతీస్, సార్జెంట్ రామశంకర్, డాక్టర్ సౌజన్య, డాక్టర్ ఫణీంద్రా, డాక్టర్ రామన్న, విజయ్‌కుమార్, హేమ, సరోజ, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 20వ డివిజన్ కార్పొరేటర్ జన్మదిన వేడుకలు

కాశిబుగ్గ, ఆగష్టు 14, ప్రభాతవార్త

స్టాండర్డ్ కమిటీ చైర్మన్ 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ జన్మదిన వేడుకలు కాశిబుగ్గలో మాజీ కార్పొరేటర్ బయ్యస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి పేదలకు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బయ్యస్వామి మాట్లాడుతూ నరేందర్ పేదల మనిషి అజాత శత్రువు డివిజన్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి డివిజన్‌ను మొదటి స్థానంలో ఉండాలని అహర్నిశలు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు రాజ్యలక్ష్మి రమేష్, వంశీ, కుసుమ సారంగపాణి, జాన్సన్, పాల్గొన్నారు.

## బీఎన్ఆర్‌కేస్ జిల్లాముఖ్య నాయకుల సమావేశం

**ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల అయిలయ్య**

మామునూర్, ఆగష్టు 14, ప్రభాతవార్త

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం (బీఎన్ఆర్‌కేఎస్) జిల్లా ముఖ్య నాయకుల సమావేశానికి బీఎన్ఆర్‌కేఎస్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హన్మకొండ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత సమస్యల పరిస్థితుల దృష్ట్యా దానికి అనుకూలంగా సంఘ నియమ నిబంధనలు మార్చుకుంటూ ముందుకు పోవాలని, సంఘ బలోపేతానికి, కార్మిక సంక్షేమానికి జిల్లా నాయకులు ఏకమై గ్రామ కార్మిక స్థాయి నుంచి కృషి చేయాల్సిన తరుణం ఆసన్నమైందని అయిలయ్య కార్మికులకు సూచించారు. కార్మికుడు సంక్షేమ ఫలాలు అనుభవించాలి, హక్కుల ద్వారా తన విలువలు పెంపొందించుకోవాలనే కోణంలో ఒక్కరి ఆలోచనలో నుంచి పుట్టి ఒక్క వ్యక్తి నుంచి కార్మిక సమూహంతో ఒక బలమైన బీఎన్ఆర్‌కేఎస్ సంఘంగా అవతరించిందని కామల్ల అయిలయ్య అన్నారు. కాని కొందరు కావాలని పని కట్టుకొని బీఎన్ఆర్‌కేఎస్ సంఘాన్ని భ్రష్టు పట్టివ్వాలని, చూస్తున్నారని కాబట్టి అనుక్షణం కార్మికులు కనిపెడుతూ అలాంటి వారిని దూరం పెడుతూ బీఎన్ఆర్‌కేఎస్ సంఘాన్న బద్నాం కాకుండా జాగ్రత్త పడుతూ కార్మికులు కలిసి ఐక్యతతో నడుచుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో వేములకొండ సంపత్‌ను రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. అలాగే హన్మకొండ జిల్లా కన్వీనర్‌గా మూలవీర నర్సింహులు జిల్లా కో కన్వీనర్‌లుగా బొంకూరి అయిలయ్య పూసల సంపత్, అంకమ్ రావు కాళేశ్వరం రాజేందర్, వంగాల సంపత్, తాటికాయల శంకర్, బుగులయ్య, రమేష్; అనిల్, సాంబయ్య అయిలయ్య చిన్ని, సంపత్ కనకయ్యగా ఎన్నుకున్నారు. రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## పోషమ్మతల్లి ఆలయ అభివృద్ధికి చేయూత

*కొత్తగూడెం టౌన్, ఆగష్టు 14 - ప్రభాతవార్త:*


పూజలు చేస్తున్న వార్డు ప్రజలు

మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డురలో పోషమ్మ తల్లి అమ్మవారి ఆలయానికి మాజీ వార్డు కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, సంజీవరావు ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధికి చేయూతనందించారు. ప్రజల కోరిక మేరకు షెడ్ నిర్మించి శ్రావణమాస పూజలు నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ రాజకుమారి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, సంజీవరావు, సుజాత, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, మురళి, భూలక్ష్మిలు పాల్గొన్నారు.

## స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా రేపు కవి సమ్మేళనం

*కొత్తగూడెం, ఆగష్టు 14 - ప్రభాతవార్త:*

ఈ నెల 16వ తేదీన కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తెలిపారు. డీఎస్పీ కార్యాలయం పక్కన ఉన్న ఎల్ఐసీ కార్యాలయం రోడ్‌లోని ఐఎంఏ హాల్‌లో మంగళవారం సాయంత్రం 4 గంటలకు కవి సమ్మేళనం ఉంటుందని, అన్ని ఏర్పాట్లు చేయాలని డీపీఆర్‌వోను ఆదేశించారు. స్వాతంత్ర్య స్ఫూర్తి - వజ్రోత్సవ దీప్తి అనే అంశంపై ఈ కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఉత్తమ కవితలకు ప్రశంసా పత్రం, మెమోంటో, శాలువాతో సత్కరించడం జరుగుతుందని, ఈ కవి సమ్మేళనం కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ముత్యాలమ్మ తల్లి ఆలయంలో శ్రావణమాసం ఉత్సవాలు

*పాల్వంచ, ఆగష్టు 14 - ప్రభాతవార్త:*



పట్టణ పరిధిలోని గాంధీనగర్ 5వ వార్డులో ఉన్న పెద్దపాలచెట్టు కింద వేంచేసిన ముత్యాలమ్మతల్లి ఆలయంలో శ్రావణమాసంలో నెలరోజుల పాటు జరిగే పూజా కార్యక్రమాల్లో భాగంగా మూడవ ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి పంచామృత అభిషేకం, శ్రీలలిత సహస్రనామం, త్రిషతి, ఖడ్గమాల, కంకుమార్చన, వమానివేదన, తీర్థప్రసాద వితరణ తదితర పూజలు జరిగయాఇ. ఆలయ ధర్మకర్త గంగపురి నాగేశ్వరరావు, భాస్కర్‌దాస్, కొత్తపల్లి లక్ష్మి, చింతలచెర్వు రాంమూర్తి, గాదె సాగర్, ఎం.శ్రీనివాస్‌రావు, చింతా రాజేశ్వరి, గుగ్గిళ్ల రత్నాచారీలు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి రద్దు

*కొత్తగూడెం, ఆగష్టు 14 - ప్రభాతవార్త:*

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ సెలవుకావడంతో సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు డీఆర్‌వో అశోక్ చక్రవర్తి తెలిపారు. ఈ సమాచారాన్ని ప్రజలు గమనించాలని, ఎవరూ కలెక్టరేట్‌కు రావొద్దని సూచించారు.

# దివ్యోత్సవం - దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న జీఎం పర్సనల్

*కొత్తగూడెం, ఆగష్టు 14 - ప్రభాతవార్త:*

తెలంగాణ విభిన్న ప్రతిభా వంతుల సంఘం (టీవీపీఎస్) అధ్యక్షుడు గుండపనేని సతీష్ ఆధ్వర్యంలో స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన దివ్యోత్సవంలో సింగరేణి జీఎం పర్సనల్ కే.బసవయ్య ముఖ్య అతిథిగా పాల్గొనిజ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... టీవీపీఎస్ మొదటి సభ్యుడు, దివ్యాంగ శిఖరం, ప్రముఖ ఇంజనీర్ సత్యనారాయణరెడ్డి జయంతిని పురస్కరించుకొని టీవీపీఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య, తాళ్లూరి వెంకటేశ్వరరావు, ఏవీరెడ్డి ఎర్రా కామేష్, నరాల సత్యనారాయణ, మొక్కల వెంకటయ్య, మొక్కల రాజశేఖర్, నాగరాజు, ప్రమీల దంపతులు, యంగ్ ఇండియా బాలు, ఇతర సభ్యులు, దివ్యాంగులు పాల్గొన్నారు


జ్యోతిప్రజ్వలన చేస్తున్న సింగరేణి జీఎం పర్సనల్ బసవయ్య

## బోనమెత్తిన ఎడవల్లి

*పాల్వంచ, ఆగష్టు 14 - ప్రభాతవార్త:*



మండలంలోని పాండురంగాపురం గ్రామంలో ఆదివారం జరిగిన బోనాల పండుగలో టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ పాల్గొన్నారు. ముత్యాలమ్మ ఆలయంలో కొబ్బరికాయ కొట్టి బోనమెత్తారు. బోజనం ప్రకృతి బోనం అంటే... భోజనం.. జానపదులు తమకు ఇష్టమైన గ్రామదేవతలకు సమర్పించే నైవేద్యమే బోనమని అన్నారు. దీన్ని కొత్త కుండలో వండి ప్రదర్శనగా వెళ్లి గ్రామదేవతలకు భక్తిప్రపత్తులతో సమర్పిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వీరయ్య చౌదరి, చంద్రగిరి సత్యనారాయణ, రవి, దస్రు, కిషన్ నాయక్, డాక్టర్ బిందు పల్లవి, బాలు, దేవి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణనగర్‌లో బోనాలు

*పాల్వంచ, ఆగష్టు 14 - ప్రభాతవార్త:*



మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ నగర్‌లో బోనాల జారతను నిర్వహించారు. ఆదివారం నాడు బీజేపీ అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక మహిళలు ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాలు, డిజే స్టెప్పులతో ప్రజలు అమ్మవారికి బోనాలు సమర్పించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

## సామూహిక జాతీయ గీతాలాపనలో పాల్గొనాలి

*లక్ష్మీదేవిపల్లి, ఆగష్టు 14 - ప్రభాతవార్త:*



వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం ఉదయం 11.30 గంటలకు జరిగే సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్సై జలకం ప్రవీణ్ కోరారు. మండలంలో మూడుకేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, హోండా షోరూం, రేగళ్ల, హేమచంద్రాపురం క్రాస్‌రోడ్ వద్ద ఈ కార్యక్రమం ఉంటుందని, మండల ప్రజలు తప్పక పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కృంగిపోయిన బ్రిడ్జిని పరిశీలించిన సీపీఎం బృందం

*సుజాతనగర్, ఆగష్టు 14 - ప్రభాతవార్త:*



మండలంలోని సీతంపేట గ్రామాల మధ్య ఎదుళ్ల వాగుపై ఆనాటి ప్రభుత్వం 2000 సంవత్సరంలో పూర్తి చేసింది. ఈ తరుణంలో 15 గ్రామాల ప్రజలకు రాకపోకలు సులభతరం అయ్యాయి. ఈ తరుణంలో సీపీఎం నిర్వహించిన పోరాటాల ఫలితంగా ప్రభుత్వం రూ.6.28 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టింది. బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనకడన నాసిరకంగా పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సదరు కాంట్రాక్టర్ చాప్టర్ కింద మట్టి తీయడం వల్ల బ్రిడ్జి కృంగిపోయి రాకపోకలు స్తంభించాయి. అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం నాణ్యత లేకుండా కొత్త బ్రిడ్జి పనులు సాగుతున్నాయి. కావున కొత్త బ్రిడ్జి పనులు వెంటనే పూర్తి చేయాలని మండల కార్యదర్శి వీర్ల రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్రా శివరామకృష్ణ, కొండే కృష్ణ, వీర్ల సత్యం, శ్రీధర్ రాజు, వీర్ల ముత్తయ్య, బండారి రాంబాబు, ఉడుగుల శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## ఎందరో త్యాగధనుల ఉద్యమాల ఫలితమే స్వాతంత్ర్య ఫలితాలు

*పాల్వంచ, ఆగష్టు 14 - ప్రభాతవార్త:*

లక్షలాది మంది త్యాగధనుల ఉద్యమాల ఫలితంగానే స్వాతంత్ర్యం సిద్ధించిందని, స్వాతంత్ర్యం ఫలాలను మనం ఇప్పుడు అనుభవిస్తున్నామని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. వజ్రోత్సవాల్లో భాగంగా ఆదివారం పాత పాల్వంచలోని గడియకట్ట శ్రీనివాసపురం కాలనీలో ఇంటింటికీ జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు బొమ్మా శ్రీనివాస్, బొందిలి రాంబాబు, గడ్డం రమణయ్య, ఆర్పీలు యాటా అరుణ, పుష్పలత, సాబీరా బేగం, త్రిదేవ్, ప్రవీన్, సామ్రాజ్యం, ఇరుగు లక్ష్మిలు పాల్గొన్నారు.



## బోనాల జాతరలో మున్సిపల్ కమిషనర్

*పాల్వంచ, ఆగష్టు 14 - ప్రభాతవార్త:*

ఆదివారం గొల్లగూడెంలో జరిగిన ముత్యాలమ్మ బోనాల జాతరలో పాల్వంచ మున్సిపల్‌కమిషనర్ చింతా శ్రీకాంత్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్‌లు పాల్గొన్నారు. బోనమెత్తి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# మెగాఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసీంను అభినందించిన ఎమ్మెల్యే

*పాల్వంచ, ఆగస్టు 14 - ప్రభాతవార్త:* ఈ నెల 22వ తేదీన సినీ నటుడు చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఖాసీం న్యూ పాల్వంచ మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ముందస్తు వారోత్సవాల పోస్టర్‌ను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. పాల్వంచ లక్ష్మీదేవిపల్లిలో ఉన్న యువసేన అనాథ శరణాలయంలో 15వ తేదీన అన్నదానం, 16వ తేదీన మొక్కలు పంపిణీ, మొక్కలు నాటడం, 17వ తేదీన సాయిబాబా గుడిలో పూజలు, 18వ తేదీన చీరెలు పంపిణీ, 19వ తేదీన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు, 20వ తేదీన



చిన్నారులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, మస్తాన్, ఇర్ఫాన్, బాషా, రహీం, సైదులు, రసూల్, హరీష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక గీతాలాపనలో పాల్గొనాలని

*చంద్రుగొండ, ఆగస్టు 14 - ప్రభాతవార్త:*



స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఈ నెల 16వ తేదీన ఉదయం 11.30 గంటలకు జరిగే సామూమిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గనాలని ఎస్సై విజయలక్ష్మీ పిలుపునిచ్చారు. సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని, మండల వ్యాప్తంగా 15 సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, చంద్రుగొండ ప్రధాన సెంటర్‌తో పాటు పోకలగూడెం, తిప్పనపల్లి ప్రధాన సెంటర్, మద్దుకూరు ప్రధాన సెంటర్, సత్యనారాయణపురం ప్రధాన సెంటర్, దామరచర్ల మ్యాంగో మార్కెట్, బెండాలపాడు ప్రాథమిక పాఠశాల, కరసలబోడు ప్రధాన సెంటర్, గానుగపాడు ప్రధాన సెంటర్, రావికంపాడు ప్రధాన సెంటర్, గుర్రాయిగూడెం ప్రధాన సెంటర్, సీతాయిగూడెం పంచాయతీ కార్యాలయం, మంగయ్య బంజర, బాల్యాతండా, వెంకట్యాతండాల్లో ఉంటుందని, ఈ సెంటర్లలో డీజే, మైక్ సిస్టంలు ఏర్పాటు చేయడం జరిగిందని, అందరూ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బొగ్గుగనుల ప్రైవేటీకరణను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం

*కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 14 - ప్రభాతవార్త:*




సింగరేణి బొగ్గు గనులను ప్రైవేట్ కాంట్రాక్టర్ల చేతుల్లోకి వెళ్లనివ్వమని, తాము ఊర్తిగా వ్యతిరేకిస్తున్నామని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్ అన్నారు. ఆదివారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వానికి విరుద్ధంగా త్వరలోనే సమ్మె నరోటీసు ఇస్తామని, ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా సహించేది లేదని అన్నారు. ఈ పోరాటంలో టీబీజీకేఎస్ ముందుండి పోరాడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, చిలక రాజయ్య, గౌస్, విప్లవ్, శేఖర్, కుమార్, చిరంజీవి, జేబీ మోహన్, వలస కుమార్, సుధాకర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావులు పాల్గొన్నారు.

## హై స్కూల్ విద్యార్థులకు యూనిఫాం అందజేత

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు స్థానిక సర్పంచ్ మడి రాజేష్ చేతులమీదుగా యూనిఫాంలను అందించారు. సోమవారం నిర్వహించే 75వ స్వాతంత్ర్య వేడుకల్లో యూనిఫాంతో వేడుకలకు హాజరయ్యేందుకు ఈ దుస్తులు ఉపయోగపడతాయని సర్పంచ్ తెలిపారు. 6 నుండి 10వ తరగతి చదువుతున్న 91 మంది విద్యార్థులకు ఈ యూనిఫాంలను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అపకా శంకర్, ఎస్ఎంసీ సభ్యులు ఎస్సే హుస్సేన్‌అహ్మద్, సరిత, కుమారి, పీఈటీ సునీత, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఎంఎస్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ విజయవంతం

*కొత్తగూడెం, ఆగస్టు 14 - ప్రభాతవార్త:*



ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా బీఎంఎస్ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ జెండాలతో నిర్వహించిన తిరంగా ర్యాలీ విజయవంతం అయింది. కొత్తగూడెంలోని బీఎంఎస్ కార్యాలయం నుంచి ప్రారంభమై ఎండీ టైప్ క్వార్టర్స్, మెయిన్ హాస్పిటల్, హెడ్డాఫీస్, ఎంసీ టైప్ క్వార్టర్స్, రామవరం 14 నంబర్, బర్మాక్యాంప్ నుంచి బాబూక్యాంప్ రామాలయం, జీవీ మాల్, పోస్టాఫీస్, సూపర్‌బజార్ రెల్వే స్టేషన్, పెద్దబజార్, గణేష్ టెంపుల్ నుంచి లక్ష్మీదేవిపల్లి, బస్టాండ్ నుంచి రైటర్‌బస్తీ, ఎంబీ టైప్ క్వార్టర్స్, ఎల్ఐసీ కార్యాలయం, కేసీవోఏ క్లబ్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. అనంతరం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రధాన వక్తగా బీఎంఎస్ జాతీయ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి పాల్గొని ప్రసంగించారు. బీఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ పి.మాధవ్‌నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ తిరంగా ర్యాలీలో బీఎంఎస్ నాయకులు, సింగరేణి ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఫోటోషూట్‌తో ప్రాణాలను లెక్కచేయని విద్యార్థులు

### - కెమేరాల కోసం స్టూడియోల చుట్టూ తిరుగుతున్న వైనం

*చంద్రుగొండ, ఆగస్టు 14 - ప్రభాతవార్త:*



ఫోటోలు అంటేనే మధురానుభూతులను గుర్తు చేసేది. ఫోటోలంటే గత జ్ఞాపకాలను గుర్తు చేసేది అలాంటి ఫోటోలకు నేటి కాలేజ్ స్టూడెంట్స్ ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు. అలా ఫోటోలు తీసుకునేందుకు ఫోటోషూట్ పేరుతో కెమేరాలతో పాటు తమ సెల్‌ఫోన్‌లో సెల్ఫీ అంటూ ఫోటోలు ఇగేందుకు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చెరువులు, వాగులు, ట్రైన్ ట్రాక్ వద్ద కదులుతున్న ట్రైన్ నుంచి సెల్ఫీలు దిగుతూ ప్రమాదశాత్తు మృతి చెందిన విద్యార్థులు ఎందరో ఉన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం కరోనా పుణ్యమా అంటూ ఆన్‌లైన్ తరగతులు పేరుతో తల్లిదండ్రులు వేల రూపాయలు పెట్టి సెల్‌ఫోన్లు కొనిపెట్టారు. ఏ స్థాయిలో విద్యార్థులు ఫోటోషూట్‌పై పిచ్చి పెరిగి స్టూడియోల చుట్టూ తిరుగుతున్న విద్యార్థులపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.. చంద్రుగొండ మండలం చంద్రుగొండలో ఓ ప్రైవేట్ పాఠశాలలో ఆరు, ఏడు తరగతులు చదువుతున్న విద్యార్థులు కొందరు గ్రూప్‌గా ఏర్పడి స్కూల్ సెలవు దినాల్లో ఫోటోలో దిగేందుకు చంద్రుగొండలో ఉన్న స్టూడియోల చుట్టూ అద్దె కెమేరాలు కావాలంటే తిరుగుతున్నారు. స్టూడియో యజమానులు ఏం చేస్తారని అడిగితే ఆ విద్యార్థులు ఇచ్చిన సమాధానాలు నిగ్గరపోయేలా ఉన్నాయి. తాము ఫోటోషూట్ చేస్తామని... తమకు కావాలని చెప్పడంతో ఎక్కడ షూట్ చేస్తారని అడిగితే రైల్వే ట్రాక్‌పైన, కదులుతున్న రైలు పక్కన ఉండి ఇలా ఎన్నో అనుకున్నామని, తమకు ఖచ్చితంగా కెమేరా కావాలని, అద్దె ఇస్తామని చెప్తున్నారని తెలిసింది. ఇప్పటికైనా తల్లిదండ్రులు తమ పిల్లలు ఎటెళ్తున్నారు... ఏం చేస్తున్నారనే విషయాలపై దృష్టి సారించాలని, ఏదైనా జరగరానిది జరిగితే గుండెలవిసేలా రోధించడం కంటే మొదట్లోనే వీటిని రూపుమాపాలని పలువురు కోరుతున్నారు.




## అన్ని కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి వేడుకల్లో పాల్గొనాలి

*కొత్తగూడెం, ఆగస్టు 14 - ప్రభాతవార్త:*



అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ఉదయం 10 గంటల వరకు ప్రగతి మైదానానికి చేరుకోవాలని కలెక్టర్ అనుదీప్ అధికారులను ఆదేశించారు. ఆదివారం అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం ప్రగతి మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. 15వ తేదీన ప్రతీ ఇంటిపై జాతీయ పతాకం ఎగిరేలా చూడాలని, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు పర్యవేక్షణ చేయాలని అన్నారు. 16వ తేదీన ఉదయం 11.30 గంటలకు జిల్లా వ్యాప్తంగా చిన్నాపెద్దా తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు సామూహిక జాతీయ గీతాలాపనలో పాల్గొనాలని, ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొనాలని అన్నారు. షాపుల్లో ఉన్న వారు బయటికి వచ్చి గీతాలాపన చేయాలని చెప్పారు. ఆహనదారులు కూడా నిర్దేశిత సమయానికి కొద్ది నిమిషాల ముందు ఎక్కడి వారు అక్కడే ఆగిపోయి మనస్సునిండా జాతీయ గీతాలాపన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్నిశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కృంగిన సీతంపేట బ్రిడ్జి...

### - రాకపోకలకు అంతరాయం

*సుజాతనగర్, ఆగస్టు 14 - ప్రభాతవార్త:*



మండల కేంద్రమైన సుజాతనగర్ నుంచి సీతంపేట బంజర పంచాయతీకి వెళ్లే రహదారి మధ్యలో ఎదుళ్లవాగు ప్రవహిస్తోంది. ఈ ఎదుళ్లవాగుపై గతంలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. ఈ బ్రిడ్జి మీదుగా సీతంపేట బంజర, సీతంపేట, కోమటిపల్లి, రెడ్డిపల్లి, ఇతర గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించేవారు. అయితే ఈ బ్రిడ్జి అవసాన దశకు చేరుకోవడంతో పక్కనే కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. అయితే అది కూడా పూర్తికాలేదు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు వరద పోటెత్తడంతో ఎదుళ్లవాగు ఉదృతంగా ప్రవహించింది. అదే విధంగా నూతన బ్రిడ్జి నిర్మాణం సమయంలో పక్కన ఉన్న మట్టిని మొత్తం తోడేయటంతో వరద ఉదృతికి బ్రిడ్జి కింద ఉన్న మట్టి మొత్తం వరద నీటికి కొట్టుకుపోయింది. దీంతో బ్రిడ్జి కిందక కుంగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై తిరుపతి, ఎంపీడీవో వెంకటలక్ష్మి, పీఆర్ ఏఈ శివలాల్‌లు ఆదివారం సాయంత్రం బ్రిడ్జిని సందర్శించి రాపోకలు నిలిపివేశారు. ఏ సమయంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి కావడంతో వాహనాలు ఈ బ్రిడ్జిపై నుంచి వెళ్లకుండా



దారిమళ్లించారు. పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో సుమారు 15 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇది జరిగిందని పలు పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు.

# ముఖ్యమంత్రి ప్రకటించిన రూ.1000కోట్లుకు ఎటువంటి చట్టబద్ధత ఆమోదం లేదు

**-సమస్యకు శాశ్వత పరిష్కారం ప్రభుత్వాలు చూపే వరకు పోరాటం ఆగదు**

**-రెండవ రోజు సాగిన సీపీయం రిలే నిరాహార దీక్షలు**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలానికి పెను ప్రమాదంగా ఉన్న కరకట్ట ఎత్తు పెంచి పొడిగించాలని, ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలపాలని, రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని కేంద్ర ప్రభుత్వం దగ్గరకు తీసుకుని వెళ్ళి, నిపుణులతో చర్చ వేయాలని తదితర డిమాండ్లతో సీపీయం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం, ఆదివారం నిరాహార దీక్షలు జరుగుతున్నాయి. ఈ రెండు రోజు దీక్షలకు టిఎన్‌జీవోస్ నాయకులు డెక్క నరసింహారావు, బీసీ వెల్ఫేర్ సంక్షేమ సంఘం గద్దల నరసింహారావు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు చారుగుళ్ళ శ్రీనివాస్, సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. భద్రాచలంలో ప్రజానీకం, వరద ముంపు ప్రాంతాల కాలనీ వాసులు భయ భ్రాంతులకు గురవుతూ గోదావరి వరదల వలన మానసిక ఇబ్బందికి లోనవుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా అన్ని రాజకీయ పక్షాలు పట్టణ ప్రజలు కలిసి ఈ ఉద్యమాన్ని కొనసాగించడం ద్వారా సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి కేసీఆర్ జూలై నెలలో మొదటి వరదల సందర్భంగా రూ.1000కోట్ల వాగ్ధానం చేశారని,



ఇంతవరకు ఆ పనులు ప్రారంభించలేదని, ఈ నిధుల ప్రకటనకు ఎటువంటి చట్టబద్ధత ఆమోదం లేదని అన్నారు. రానున్న శాసనసభ సమావేశాలలో నిధులతో పాటు భద్రాచలం ప్రాంతానికి పొంచి ఉన్న ముప్పుపై చర్చ చేయాలని కోరారు. ఐదు గ్రామపంచాయతీల విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించి అఖిలపక్షాన్ని ఢిల్లీకు తీసుకు వెళ్ళి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని అన్నారు. వరదల వలన రెండవ దఫా వస్తున్న గోదావరి వదరల వలన ప్రజలు ఆందోళన చెందుతున్నారని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి కరకట్టను పటిష్టం చేయాలని, లీకులను అరికట్టడంలో ప్రభుత్వం అధికారులు తగిన చొరవ చేయాలని అన్నారు. కొదిపాటి వరద వస్తుందని రాత్రి కురిసిన వర్షం కారణంగా ఆ నీరు ఎటువం పోవడం కారణంగా కాలనీలకు వస్తున్నాయని అన్నారు. తక్షణమే చర్యలు తీసుకుని లీకులను అరికట్టాలని డిమాండ్ చేశారు. సీపీయం తన బాధ్యతగా ఈ రెండు రోజుల దీక్షల ద్వారా భద్రాచలం ప్రాంత ప్రజల ఆవేదనను ప్రభుత్వానికి ప్రజలకు తెలియజేడానికి ఈ ఉద్యమం అఖిలపక్షంగా మారి భద్రాచలం సమస్యకు శాశ్వత పరిష్కారం ప్రభుత్వాలు చూపే వరకు పోరాటం చేయాలని అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రధానంగా బిజేపీ ప్రభుత్వం పూనుకోవాలని, పోలవరం జాతీయ ప్రాజెక్టు కాబట్టి




రెండు తెలుగు ప్రభుత్వాలను సమన్వయం చేస్తూ పోలవరం బ్యాక్ వాటర్ వలన నష్టపోతున్న భద్రాచలాన్ని రోఇంచడం కోసం కరకట్టను పొడిగించాలని, అదేవిధంగా ఆందోలు న్న ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణకు అనుసంధానం చేస్తూ పార్లమెంట్‌లో బిల్లు ఆర్డినెన్స్ తీసుకురావాలని, అప్పుడే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. ఆదివారం దీక్షలలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, సున్నం గంగా, కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెంకటరెడ్డి, నాదెళ్ళ లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు బి.కుసుమ, డీ.సీతాలక్ష్మి, యు.జ్యోతి, జీవనజ్యోతి, శాఖ కార్యదర్శులు కూర్చున్నారు. ఈ దీక్షలకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నుండి డాక్టర్ సుదర్శన్‌రావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి కంభంపాటి సురేష్, సభ్యులు పల్లింటి దేశప్ప, మెడికలన ల్యాబ్స్ యూనియన్ నాయకులు సాగర్, నాగరాజు, చందు, ఆల్ ఇండియా లాయర్ అసోసియేషన్ నాయకులు ఎం.వీ.ప్రసాద్, సీఐటీయూ కార్పెంటర్స్ యూనియన్ బాధ్యులు నర్సింహాచారి, మధుసూదనాచారి, అప్పారి రాము, హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమాదేవీ పాల్గొని సంఘీభావం తెలిపారు. అదేవిధంగా భద్రాచలం పట్టణంలోని ముంపు కాలనీలు ప్రజలు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ.నర్సా రెడ్డి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు, వై.వెంకటరామారావు, పీ.సంతోష్‌కుమార్, పట్టణ కమిటీ సభ్యులు ఎన్.నాగరాజు, సీ.హెచ్.మాధవరావు, ఎస్.భూపేంద్ర, కుంజా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తీజ్‌పండుగ వేడుకలు

**-తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే హరిప్రియ**

*టేకులపల్లి,ఆగష్టు14 ప్రభాతవార్త:*



మండలంలోని పలు గిరిజన గ్రామాలలో తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. బంజారాల సాంస్కృతిక, సాంప్రాదాయాలకు ప్రతీకగా జరుపుకుంటున్న తీజ్ వేడుకల్లో ఇల్లెందు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియా పాల్గొన్నారు. పండుగ చివరి రోజున మొలకెత్తిన గోదుమ బుట్టలతో యువతులు ఎత్తుకొని గ్రామంలోని పెద్దలు,యువతులు, యువకులు, మహిళలు కలసి సంప్రదాయకంగా నృత్యాలతో,ఆట పాటలతో ఊకికి సమీపాన గల వాగులో నిమజ్జనం చేయడానికి ఊరేగింపుతో వెళ్లారు. ఈ వేడుకల్లో గ్రామంలోని యువతులు, గ్రామ పెద్దలు గోదుమ బుట్టలను ఎత్తుకొని ఉరేగింపులతో,ఆటపాటలతో నిమజ్జనానికి వెళ్లారు.అనంతరం ఎమెమ్మెల్యే మాట్లాడారు. తీజ్ పండుగలో ప్రత్యేకత ఉందని, కన్నెపిల్లలతో జరుపుకునే పండుగలో ప్రత్యేక పూజలలో తండావాసులంతా ఆయుఆరోగ్యాలతో ఉండాలని,పాడి పంటలతో సమృద్ధిగా వరాషలు పడాలని వేడుకుంటారన్నారు. ఈ వేడుకల్లో తండా బంజారా నాయకులు గ్రామపెద్దలు బానోత్ మోతిలాల్‌నాయక్, నాయకులు బానోత్ బాలాజీ, గుగులోత్ మానునాయక్, నరేందర్,శంకర్, మంగీలాల్‌నాయక్, మోతిలాల్, వాంకడోతు పూన్యనాయక్, గుగులోత్ బాలాజీ, బానోత్ కృష్ణ, భూక్య బన్సిలాల్, భూక్య పూల్యానాయక్, భూక్య లాలు, నునావత్ మంగీలాల్,హేమనాయక్, సక్రియా, గుగులోత్ లాల్యినాయక్, భూక్య లాల్యి తదితరులు పాల్గొన్నారు.

## ముంపు మండలాలపై మోడీ మరణ శాసనం

**-రాముని గురించి మాట్లాడే అర్హత మోడీకి లేదు**

**-ముఖ్యమంత్రి కేసీఆర్ ఇకనైనా కేంద్రంతో సూటిగా మాట్లాడాలి**

**-అఖిలపక్షంతో మోడీని కలుదాం**

**-సీపీయం ర్ట్రాష కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




తెలంగాణకు చెంఇన ఏడు మండలాలను ఆంధ్రాలో కలుపుతూ వాటిని జల సమాధిగా మార్చే ఉట్రలో భాగంగా ప్రధానమంత్రి హోదాలో నరేంద్రమోదీ తొలి సంతకం చేశారని, ఇది ఏడు ముంపు మండలాల మోడీ మరణ శాసనమని సీపీయం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ఆరోపించారు. గోదావరి కరకట్ట ఎత్తు పెంచాలని, ఐదు గ్రామపంచాతీలను తిరిగి తెలంగాణలో కలపాలని, బిజేపీ ఇందుకు సంబంధించి పార్లమెంట్‌లో ఆర్డినెన్స్ తీసుకురావాలని, కేసీఆర్ ప్రకటించిన రూ.1000కోట్లు తక్షణమే విడుదల చేయానలి, పోలవరం ముంపుపై నిపుణుల కమిటీ వేయాలని తదితర డిమాండ్‌లతో సీపీయం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలంలో గత రెండు రోజులుగా నిర్వహించిన రిలే నిరాహార దీక్షల ముగింపు కార్యక్రమంలో ఆదివారం పోతినేని పాల్గొని ప్రసంగించారు. రాముని పేరుతో ఈ దేశంలో అధికారంలోకి వచ్చిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది బిజేపీనే అని, మరి భద్రాద్రి రామునిపై మోడీకి ఎందుకు శ్రద్ధ లేదని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు పేరుతో 7 మండలాలకు మోడీ మరణ శాసనం లిఖించారని, పోతినేని దుయ్యబట్టారు. రాముడికి సొంత ఊరు, జిల్లా, రాష్ట్రం, చివరికి తన భూములను సైతం దూరం చేశారని ఆరోపించారు. భద్రాద్రి రాముని ఆలయానికి రక్షణ లేకుండా పోయిందని, భద్రాద్రి పుణ్యక్షేత్రం జలమయం కానుందని, నాడు నేడు ఇంజనీర్ల బృందం సూచించిన కేంద్రం ఏ మాత్రం పట్టించుకోలేదని, పోలవరం ఎఫెక్ట్ జూలైలో వచ్చిన గోదావరి వదరలు తేల్చాయని పోతినేని అన్నారు. బిజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండికి ఇదేమి పట్టింపులేదని, అసలు ఆయనకు సోయి లేకుండా పాదయాత్ర పేరుతో తిరుగుతున్నాడని విమర్శించారు. ఇకనైనా తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ కేంద్రంతో సూటిగా మాట్లాడి భద్రాద్రిని రక్షించే ప్రయత్నం చేయాలని, అందుకోసం అఖిలపక్షం కమిటీ ఏర్పాటు చేస్తే సీపీయంగా ముందుకు వస్తామని, మోడీని నిలదీస్తామని అన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎఈతుతన పెంచడం వల్లనే, సాధారణ రోజుల్లోనే భద్రాచలం పట్టణం నీట మునిగిందని, ఒక ప్రాజెక్టు నిర్మాణం పూర్తియితే భ్రదాచలం పరిస్థితి ఏమిటని ఆయన ఆందోళన వ్యక్తం చేశ్చారు. భద్రాచలం పట్టణాన్ని కాపాడాలంటే తప్పకుండా కరకట్ట ఎత్తు పెంచాలని, కరకట్టను మరింత దూరం పొడిగించాలని డిమాండ్ చేశారు. సీఎం ఇస్తాన్న రూ.1000 కోట్లు తక్షణమే విడుదల చేయాలని, లేదంటే ఒకసారి ప్రజాగ్రహానికి గురికాక తప్పదిన పోతినేని హెచ్చరించారు. అనంతరం దీక్షల్లో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి నిరాహార దీక్షలను పోతినేని విరమింప చేశారు.ఈ కార్యక్రమంలో సీపీయం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు భ్రదాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు, సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ.నర్సా రెడ్డి, పట్టణ ప్రముఖులు వైద్యులు డా.సుదర్శన్, పట్టణ ప్రముఖులు లయన్ పీ.దేశప్ప తదితరులు పాల్గొన్నారు.




## స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను శుభ్రపరిచిన బిజేపీ పట్టణ కమిటీ

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు కోనేరు చిన్నిల పిలుపుమేరకు పట్టణ అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో ఆజాదిక అమృత్ మహోత్సవంగా భాగంలో స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను పరిశుభ్రం చేసి పూలమాల వేశారు. స్థానిక తాతగుడి సెంటర్‌లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని శుభ్రపరిచి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటే వారి భావాలను నేటి తరాల వాళ్ళు రాబోయే తరాల వారికి అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, నియోజకవర్గ కన్వీనర్ కుంజా ధర్మ, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, సూరత్ సుదర్శన్, కొంజర్ల ముక్తేశ్వరరావు, యాసారపు నాగమణి, మండల కార్యదర్శి అన్నం సత్యనారాయణ, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ల సమస్యలు మా దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరిస్తాం

**-ఉమ్మడి ఖమ్మం జిల్లా డ్రైవర్ల సంఘం అధ్యక్షులు అబ్దుల్ హాకీం**

భద్రాచలం, ప్రభాతవార్త :

కొత్తగూడెం మరియు భద్రాచలంలో పనిచేయుచున్న ప్రభుత్వ డ్రైవర్ల యొక్క సమస్యలు ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకుని వస్తే తప్పనిసరిగా పరిష్కరించడానికి కృషి చేస్తామని ఉమ్మడి ఖమ్మం జిల్లా డ్రైవర్ల సంఘం అధ్యక్షులు అబ్దుల్ హాకీం అన్నారు. శనివారం నాడు రాత్రి భద్రాచలంలోని డ్రైవర్ల యూనియన్ భవనంలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వివిధ శాఖలలో పనిచేస్తున్న డ్రైవర్లు రాత్రి అనగా పగలనకా కుటుంబ సభ్యులను వదులుకొని అధికారులకు సేవ చేస్తూ ఉన్నామని అయినా మనకు వ్యక్తిగతంగా కొన్ని సమస్యలు ఉండవచ్చుని, కానీ పని ఒత్తిడిలో చెప్పుకోలేక మన యొక్క విధులు సక్రమంగా మనం చేయాల్సిన పనులు చేస్తూ మన కుటుంబాలను కూడా జాగ్రత్తగా చూసుకని అధికారుల మెప్పు పొందాలని ఆయన అన్నారు. అనంతరం భద్రాచలంలో పనిచేస్తున్న డ్రైవర్లకు హౌసింగ్ సొసైటీకి సంబంధించిన గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ సలీం, జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, జిల్లా సొసైటీ అధ్యక్షులు రామారావు, గౌడ్ గౌరవ సలహాదారు కోటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు రాఘవులు, కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షులు రామిరెడ్డి, ముఖ్యసలహాదారుడు ఆదినారాయణ, ప్రచార కార్యదర్శి భిక్షం తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ కోసం పాట్లు

**-ప్రాణాలు తెగించి వాగు దాటుతున్న ఎన్.లక్ష్మీపురం వాసులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేస్తున్న రేషన్‌బియ్యం తెచ్చుకోవడానికి ఏజెన్సీలోని గిరిజన గ్రామాలకు చెందిన ప్రజలు తమ ప్రాణాలను అరచేతితో పట్టుకుని వాగులు, వంకలు దాటి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏజెన్సీ ప్రాంతంలో నెలకొని ఉంది. రేషన్ కోసం ఏజెన్సీ వాసుల కష్టాలు ఈ విధంగా ఉన్నాయి. మండల పరిధిలోని ఎన్.లక్ష్మీపురం గ్రామస్తులు ప్రతి నెల తమ రేషన్ బియ్యం తీసుకొనుటకు సమీప రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న సింగవరం గ్రామం వెళ్ళి తీసుకుంటుంటారు. కానీ వర్షాకాలంలో ఆ రెండు గ్రామాల మధ్య పెద్ద వాగు అనే వాడు ఉండడంతో వర్షాకాల సమయంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్.లక్ష్మీపురం గ్రామం నుండి ఆంధ్రలో ఉన్న గట్టుగూడెం, కన్నాయిగూడెం, మరలా తెలంగాణలో ఉన్న తూరుబాక, రెడ్డిపాలెం, పాతమారేడుబాక మీదుగా సుమారు 15 కిలోమీటర్ల మేర ప్రయాణించి సింగవరం గ్రామంలో ఉన్న స్టోర్‌లో రేషన్‌బియ్యాన్ని తీసుకోవాల్సి వస్తుంది. ఆ రెండు గ్రామాల మధ్య ఉన్న పెద్దవాగుపై ఆ గ్రామస్తులు బ్రిడ్జి నిర్మించాలని ఎన్నో సంవత్సరాలుగా పోరాడుతూ ఉన్నారు. అయితే 2019వ సంవత్సరంలో ఐటిడిఏ ఉన్నతాధికారులు ఆ వాగుపై బ్రిడ్జికి బదులు చప్టా నిర్మించుటకు కోటి రూపాయలు మంజూరు చేశారు. 2019లో పనులు ప్రారంభించిన తరువాత ఆ చప్టాను పూర్తి చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. కానీ అదే సంవత్సరంలో అధిక వర్షాలకు పెద్ద వాగు ఉధృతంగా ప్రవహించడంతో ఆ చప్టా నీళ్ళల్లో కొట్టుకుపోయింది. ప్రభుత్వం వెచ్చించిన కోటి రూపాయల సొమ్ము నీళ్ల పాలు అయ్యాయి. మరలా ఆ రెండు గ్రామాల మధ్య వర్షాకాలంలో రాకపోకలకు అంతరాయాలు ఏర్పడి పాత పరిస్థితే మళ్ళీ తిరిగి వచ్చిందని వాపోతున్నారు. ఇదిలా ఉండగా ఆదివారం ఎస్.లక్ష్మీపురం గ్రామస్తులు రేషన్ తీసుకోవడానికి 15 కిలోమీటర్ల మేర చుట్టూ తిరిగి సింగవరం గ్రామం వచ్చి అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఏజెన్సీని గిరిజన గ్రామాల ప్రజలు వర్షాకాలంలో ఎదుర్కొంటున్న పరిస్థితులను గమనించి పెద్దవాగుపై బ్రిడ్జి నిర్మించాలని ఆ ప్రాంత వాసులు కోరుకుంటున్నారు.





## బూర్గంపహాడ్‌కు పోలవరం ప్యాకేజీ ప్రకటించాలి

**-గోదావరిలో నిరసన వ్యక్తం చేసిన బూర్గంపహాడ్ వాసులు**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన బూర్గంపహాడ్ పోలవరం ప్యాకేజిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బూర్గంపహాడ్‌లోని ఎస్సీ కాలనీ వాసులు గోదావరిలో దిగి నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం గోదావరిలో మోకాలు లోతులో దిగి ప్రభుత్వాలు తమ గోడును వినాలని బూర్గంపహాడ్‌కు పోలవరం ప్యాకేజీ ప్రకటించాలని వారు నినాదాలు చేశారు. ఆదేవిధ:గా సురక్షితమైన, మైదాన ప్రాంతాల్లో తమకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలని నిదానాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ .. ఇప్పటివరకు కిన్నెరసాని, గోదావరి నది పరివాహక ప్రాంతాల వరదలతో మండల కేంద్రమైన బూర్గంపహాడ్ ముంపుకు గురి అయ్యిందని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంమూలంగా బూర్గంపహాడ్ మరింత ముంపుకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని, పోలవరం బ్యాక్ వాటర్ వలన గత నెలలో వచ్చిన గోదావరి వలన బూర్గంపహాడ్ మండలంలోని ప్రధానంగా ఎస్సీ కాలనీ మరింత ముంపుకు గురై సర్వం కోల్పోయారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బూర్గంపహాడ్‌లోని ముంపు వాసులకు మైదాన ప్రాంతాల్లో ఇళ్ళ స్థలాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు తమ గోడుకు పరిష్కారం చూడాలని వారు అన్నారు. ప్రధానంగా ఎస్సీ కాలనీ మరింత ముందుకు గురై సర్వం కోల్పోయి నిరాశ్రయులుగా మారారని అన్నారు. కేంద్రం ప్రభుత్వం బూర్గంపహాడ్‌కు పోలవరం ప్యాకేజీ ప్రకటించాలని వారు అన్నారు. పాలక ప్రభుత్వాలు తమపై దృష్టి సారించాలని, తమ గోడుకు పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ ఎస్సీ కాలనీ వాసులు తోకల రవిప్రసాద్, కేసుపాక రామకృష్ణ, గ్రామపంచాయతీ వార్డుమెంబర్ కేసుపాక లీలావతి, మాజీ వార్డుమెంబర్ కేసుపాక బూబమ్మ, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, కేసుపాక రవివర్మ, అలవాల దుర్గాప్రసాద్, తోకల శ్రీను, బండ్ల శోభనాద్రి తదితరులు పాల్గొన్నారు.



# ఉల్లాస భరితంగా క్రీడం ఆటల పోటీలు

**-విజేతలకు జాయింట్‌కలెక్టర్ చేతులమీదుగా బహుమతులు ప్రధానం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని మండల స్థాయి క్రీడం కప్ ఆటల పోటీలు ఆదివారం ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాలలో ఉల్లాస భరితంగా జరిగాయి. విజేతలకు జిల్లా జాయింట్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఆదివారం ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాలలో ఖోఖో, వాలీబాల్, త్రాగులాగుట, షాట్‌పుట్ తదితర ఆటలను అధికారులు నిర్వహించారు. ఈ ఆటల పోటీల్లో కబడ్డీ ఆటలో మొదటి బహుమతి కొత్తపల్లి గ్రామానికి చెందిన టీంకు, రెండవ బహుమతి ప్రగళ్ళపల్లి గ్రామానికి చెందిన టీంకు లభించగా వాలీబాల్ పోటీల్లో మొదటి బహుమతి పర్ణశాల టీం, ద్వితీయ బహుమతిని రామచంద్రునిపేట టీం కైవసం చేసుకున్నాయి. ఖోఖోలో మొదటి బహుమతి ప్రగళ్ళపల్లి టీం, రెండవ బహుమతి లచ్చిగూడెం టీంకు లభించాయి. విజేతలకు జాయింట్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపి బహుమతుల ప్రధానం చేశారు. అలాగే మహిళల కోసం త్రాగులాగుట, షాట్‌పుట్ తదితర క్రీడలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీవో ముత్యాలరావు, ఆర్లగూడెం సర్పంచ్ కొర్సా సునీత, ఉపసర్పంచ్ కొర్సా నర్సింహారావు, ఎంపీటీసీ పాయం లలిత, ఆర్లగూడెం హెచ్ఎం రామారావు, పీడీ, పీఈటీలు హరికృష్ణ, పూర్ణచంద్రరావు, ముత్తయ్య, వెంకటేష్, మహాలక్ష్మి, పలువురు గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# ఆర్ట్స్ కళాశాల డిగ్రీసెమిస్టర్ ఫలితాలు వెల్లడి



ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త:
హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల డిగ్రీ బీఏ,బీకాం, బీఎస్సీ 2,4,6సెమిస్టర్ పరీక్షల ఫలితాలను ఆదివారం కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న అయిలయ్య కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య మల్లారెడ్డి ఫలితాలను విడుదల చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య ఐలయ్య మాట్లాడుతూ జూన్,జూలైలో నిర్వహించిన పరీక్షలు పూర్తయిన తరువాత కేవలం 16రోజుల్లోనే పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షల ఫలితాల్లో బీఏ సెకండ్‌సెమిస్టర్ మొత్తం 380మంది పరీక్షరాయగా 201ఉత్తీర్ణత సాధించగా (52.90)శాతం పాస్ అయినట్లు తెలిపారు. బీకాం విభాగంలో మొత్తం 214మంది పరీక్ష రాయగా 119మంది ఉత్తీర్ణత సాధించగా (55.60)శాతం, అదేవిధంగా బీఎస్సీ విభాగంలో మొత్తం 988మంది పరీక్షరాయగా 533మంది(53.95)శాతం పాస్ అయినట్లు తెలిపారు. బీఏ విభాగంలో నాల్గవ సెమిస్టర్ పరీక్షలలో మొత్తం 290మంది పరీక్షకు హాజరు కాగా 194మంది ఉత్తీర్ణత సాధించగా (66.89)శాతం పాస్ అయినట్లు, బీకాం విభాగంలో మొత్తం 178మంది పరీక్షరాయగా 123మంది ఉత్తీర్ణత సాధించగా (66.89)శాతం పాస్ అయినట్లు, బీఎస్సీ విభాగంలో మొత్తం 850మంది పరీక్షకు హాజరుకాగా 580మంది పాస్‌కాగా, (68.23)శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఆరవ సెమిస్టర్ బీఏ విభాగంలో మొత్తం 245మంది పరీక్షకు హాజరుకాగా 209మంది ఉత్తీర్ణత సాధించగా (85.30)శాతం పాస్ అయినారు. బీకాం విభాగంలో మొత్తం169మంది పరీక్షరాయగా 142మంది ఉత్తీర్ణత సాధించగా (84.20)శాతం పాస్ అయ్యారని, బీఎస్సీ విభాగంలో 729మంది పరీక్షకు హాజరు కాగా 643మంది ఉత్తీర్ణత సాధించగా (88.20)శాతం పాస్ అయినట్లు ప్రిన్సిపల్‌పేర్కొన్నారు. ఈ పరీక్షల పలితాల వెల్లడి నాటినుంచి పదిరోజుల లోపు రీవాల్యుయేషన్ కోంస దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, సహాయక రిజిష్టర్ కిష్టయ్య, పరీక్షల విభాగం కంట్రోలర్ డాక్టర్ రాజు, డాక్టర్ గిరిప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ కర్ణాకర్‌రావు, డాక్టర్ లింగయ్య, డాక్టర్ సురేష్, డాక్టర్ పుల్ల రమేష్, డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ లక్ష్మారెడ్డి, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ స్వామి శాడ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు మలి దశ ఉద్యమకారులు

ఖమ్మం, ఆగష్టు 14 ప్రభాతవార్త



హైదరాబాద్‌కు వెడుతున్న ఉద్యమకారులు

హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన భవన్‌లో ఆదివారం జరిగే తెలంగాణా మలిదశ ఉద్యమకారుల సన్మాన కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నుంచి భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమానికి 33 జిల్లాల నుంచి ఉద్యమకారులు హాజరవుతుండగా ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి తెలంగాణా మలిదశ ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ కె.వి.కృష్ణారావు ఆధ్వర్యంలో వందలాది మంది హైదరాబాద్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేకమంది మలిదశ ఉద్యమంలో పాల్గొని వివిధ రకాలుగా కష్ట నష్టాలు భరించారన్నారు. వారి సంక్షేమానికి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం బోర్డును ఏర్పాటుచేసి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వారి కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వివిధ కులసంఘాల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని, అలాగే వారి సంఘానికి గౌరవ



భవనాలను నిర్మిస్తుందన్నారు . అలాగే మలిదశ ఉద్యమ కారులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. హైదరాబాద్‌లో మంత్రులను, ఉద్యమకారులను తాము కలిసి మలిదశ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటుచే యాల్సిన ఆవశ్యకతను వివరిస్తామని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాసరావు, ఖమ్మ ంజిల్లా అధ్యక్షుడు డాక్టర్ కె.వి.కృష్ణారావు,, రాష్ట్ర కో కన్వీనర్ పాలకుర్తి కృష్ణ, గౌరవ నాయకులు వీరభద్రం, ఎస్‌డి అన్వర్, ఆసిఫ్, హైమద్‌భాయ, అశోక్‌సింగ్, పద్మాచారి, కొమ్ముప్రసాద్, అబ్బాఅలీ, గొట్టపర్తి శ్రీను, జానీ నరేందర్, సతీష్, దొడ్డా శ్రీనివాసరెడ్డి, ఎన్.వెంకటేశ్వరరావు, జగదీష్, శ్రీనివాసనాయక్,రాంబాబు, సోమరాజు శ్రీనివాస్, బురాన్ రాజకుమార్, మధుబాబు, ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్‌జీఓస్ కాలనీ ఫేజ్2లో

# ఘనంగా పోచమ్మబోనాలు

వరంగల్, ఆగష్టు 14, ప్రభాతవార్త

శ్రావణమాసం సందర్భంగా నగరంలోని టీఎన్‌జీఓస్ కాలనీలో ఆదివారం పోచమ్మ గుడిలో ఘనంగా యాటతో పాటు పోచమ్మ బోనాలను నిర్వహించారు. స్థానిక కార్పోరేటర్ సిరంగి సునీల్ కుమార్ శ్రావణ మాసం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీఎన్‌జీఓస్ కాలనీ, చుట్టపక్కల గల కాలనీలలోని భక్తులు అనేక మంది అమ్మవారికి బోనాలను సమర్పించారు. అమ్మవారి కృపతో కాలనీ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పోచమ్మతల్లిని వేడుకున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తామని, ప్రతి సంవత్సరం సంతోషంగా భక్తులు చెల్లించుకునేలా అమ్మవారి కృప భక్తులకు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, ఆలయ కమిటీ



అధ్యక్ష కార్యదర్శులు రామ్‌రెడ్డి కోశాధికారి రాచర్ల కిరణ్, సభ్యులు కృష్ణారెడ్డి, రమేష్ శ్రీధర్ సింగ్, శ్రీధర్ రెడ్డి, బొమ్మర రమేష్, సదాశివరెడ్డి, సతీష్ రెడ్డి రాజుగౌడ్, లక్ష్మారెడ్డి రాజు నాయక్, సంపేట రాఘవులు, ఎల్ శ్రీధర్ రెడ్డి, సదానందం సురేష్, వాస్‌దేవరావు, శ్రవణ్ కుమార్, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే పెద్ది



నర్సంపేట, ఆగష్టు 15, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని నేడు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వర్షాకాలంలో వచ్చేటువంటి సీజనల్ వ్యాధుల పట్ల ఆసుపత్రిలో వైద్యులు అందిస్తున్నటువంటి వైద్య సేవలను,నైరాలజీ ల్యాబ్, ఆసుపత్రి సిబ్బంది, తాలూకా రికార్డులను పర్యవేక్షించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి ముఖాముఖి మాట్లాడి అక్కడి స్థితిగతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖచే నిర్వహించబడే అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడానికి ఆరోగ్యశాఖ మంత్రివర్యులు హరీష్‌రావు గతలో నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు హామి ఇవ్వడం జరిగింది. కరోనాకి సంబంధించి ఆర్‌టిపిసిఆర్ టెస్ట్ ఉచితంగా నర్సంపేట నియోజకవర్గంలో రాభోయే 15 రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అలాగే 57 రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించేటువంటి తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను మరో మూడు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. హాస్పిటల్ డ్యూటీ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఎమ్మెల్యే వెంట ఆసుపత్రి సూపరిండెంట్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుద్ద ముక్కపై జాతీయ చిహ్నం

నర్సంపేట, ఆగష్టు 14, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ కళాకారునికి అవార్డు అందుకున్న నర్సంపేటకు చెందిన మైక్రో ఆర్టిస్ట్ శ్రీరామోజు జయకుమార్ 75వ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని చాక్‌పీస్‌పై అద్భుతమైన కళాకండాన్ని ఆవిష్కరించారు. జాతీయ చిహ్నంలోని నాలుగు సింహాలను, బెల్ ఆకారంలో లోటస్ గద్దెపై అశోకచక్రం గుర్రం, ఎద్దు, ఎనుగును, చెక్కాడు అంతే కాకుండా జాతీయ జెండాను చిత్రించి దేవనాగరి లిపిలో సత్యమేవా జయతే అనే అక్షరాలతో 75 అజాదీకా అమృత్ మహోత్సవ్ అనే ఆంగ్ల అక్షరాలను లిఖించాడు.ఈ సందర్భంగా జయకుమార్ మాట్లాడుతూ నేట తరానికి స్వాతంత్ర్య ఉద్యమం యొక్క ఆవశ్యకతను తెలియజేయడానికి ఈ వజ్రోత్సవ వేడుకలు ఎంతో గాని ఉపయోగ పడుతాయని దేశంలోని యువతలో దేశభక్తిని పెంపొందించేందుకు ఈ కళాకండాన్ని రూపొందించినట్లు జయకుమార్ తెలిపారు.

# దేశ భక్తిని చాటేలా ఘనంగా వజ్రోత్సవాలు

పరకాల, ఆగష్టు 14,ప్రభాతవార్త

దేశభక్తిని ద్విగుణీకృతం చేసేలా స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలను జరుపుకోవడం సతోషంగా ఉందని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి సారంగపాణి పేర్కొన్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి బయటుదేరి జాతీయ రహదారి గుండా వార్డుల్లో తిరంగా యాత్రలో భాగంగా జాతీయ పథకాన్ని పట్టుకొని దేశభక్తికి సంబందించిన నినాదాలు ఇస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున వజ్రోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు దేశంలో ఎవ్వరు అమలు చేయలేని విధంగా పుట్టిన నాటి నుంచి పెద్దయ్యే వరకు కుటుంబ పెద్దల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్, రైతుబంధు, రైతుభీమా, రైతులకోసం దళిత బందు, వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలు ఇచ్చి ఆదుకున్న మహీయుడని అన్నారు. దేశానికి మహనీయులు స్వాతంత్ర్యం తెచ్చినట్లే తెలంగాణకు స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహనీయుడు ముఖ్యమంత్రి కేసిఆర్ అని అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. ఆయన పాలనలో పని చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఒక్కసారి చెబితే ఏకలవ్య శిష్యునిలా ఆయన్ని ఆదర్శంగా తీసుకొని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అజాదిక అమృత్ మహోత్సవ వేడుకలు....

అజాదిక అమృత్ మహోత్సవ 75 సంవత్సరాల స్వాత ంత్ర్య భారత వేడుకల సందర్భంగా ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా స్వాతంత్ర్య భారత దినోత్సవంలో భాగంగా తిరంగ జెండా ర్యాలీ నిర్వహించినట్లు పేర్కొన్నారు.జాతీయ జెండా తీసుకున్నవారందరు ఇంటిపై తప్పకుండా ఎగురవేసి భారత దేశ కీర్తిని దశదిశలా చాటాలని వారు ప్రజలను కోరారు. అనేక మంది ప్రాణాలను త్యాగం చేసి అనేక కష్టాలను ఓర్చుకొని బ్రిటీష్ సంకెళ్లను తెంచుకొని సంపాదించుకున్న మన స్వతంత్రానికి గుర్తుగా మన జాతీయ జెండాను ప్రతి ఇంటిపై ఎగురవేసి ప్రతి పౌరుడు దేశభక్తిని ప్రదర్శించేలా జాతీయ జెండాను ఎగురవేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి శోభారాణి, గందె శిరీష, తోడుపునూరి స్వప్న, సూర్యదేవర స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



# జెండా ఎత్తిన చిన్నోడు

## ఇంటిపై నేనే జెండా ఎగురేస్తాను

ఖిలావరంగల్, ఆగష్టు 14, ప్రభాతవార్త

భారతదేశం 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న వేళ చిన్నారుల నుంచి వృద్ధుల వరకు జాతీయ జెండా ఎత్తి గర్వంగా బారత్ మాతాకీ జై అంటూ ప్రతిధ్వనిస్తున్నారు. 75 వజ్రోత్సవ వేల ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండా ఎగరేయాలని ప్రభుత్వ సూచనలు అందరూ పాటిస్తున్నారు. దీనికి తోడు ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఆదివారం 34వ డివిజన్ శివానగర్ చెందిన 5 సంవత్సరాల అగస్త్య అనే చిన్నోడు నాకు జెండా కావాలి అని మారం చేయగా తల్లిదండ్రులు జాతీయ జెండాను అందించగా జెండా ఎత్తి పట్టుకొని భారత్ మాతాకీ జై అంటూ నినదించాడు. మన ఇంటిపైనేనే జెండా ఎగరేస్తాను అని ప్రతిన బూనినాడు చిన్నారి అగస్త్య స్థానిక వందన హైస్కూల్‌లో ఎల్కేజీ విద్యను అభ్యసిస్తున్నాడు చిన్నోడి దేశభక్తిని చూసి ప్రతి ఒక్కరు అగస్త్యను అభినందించారు.

## సీనియర్ సిటిజన్లను సన్మానించిన రాంచంద్రనాయక్

ఇల్లెందు, ప్రభాతవార్త : 45వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని ఇల్లెందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ భూక్య రాంచంద్రనాయక్ సీనియర్ సిటిజన్లు, పురప్రముఖులు, సీనియర్ జర్నలిస్టులను ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వజ్రోత్సవ వేడుకల సందర్భంగా సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పట్టణంలోని జవహర్ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో 50 మంది పట్టణ పురప్రముఖులు, సీనియర్ సిటిజన్లు, సీనియర్ జర్నలిస్టులను శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు ఎస్.కె.జాని, పట్టణ, మండల నాయకులు సుదర్శన్‌కోరి,



రామిశెట్టి జగన్నాథం, మాడిశెట్టి లక్ష్మినారాయణ, మారగని శ్రీనివాస్‌గౌడ్, బత్తుల వెంకటనారాయణ, బిఎన్ గోపాల్, ప్రవీణ్, సంపత్‌నాయక్, బాలకృష్ణ, శంకర్, బయ్యారం, గార్ల, ఇల్లెందు మండలాలకు చెందిన నాయకులతో పాటు, పట్టణంలోని పలు పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.




## మహిళలకు ముగ్గుల పోటీల నిర్వహణ

ఇల్లెందు, ప్రభాతవార్త :



హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఇల్లెందులోని వైసీవోఏ క్లబ్‌లో ఆదివారం లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను సింగరేణి యాజమాన్యం నిర్వహించింది. ఈ పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లేడీస్ క్లబ్ సెక్రటరీ బి.హేమలత మాట్లాడుతూ ఈ ముగ్గుల పోటీలను హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ఇల్లెందు ఏరియా జేకే కాలనీలోని సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించే స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలలో జీఎం ఎం. షాలేమురాజు చేతుల మీదుగా బహుమతులు ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

## టేకులపల్లిలో ఆజాదీకా గౌరవ్ పాదయాత్ర

టేకులపల్లి,ఆగస్టు 14 ప్రభాతవార్త:



ఏఐసిసి టీపీసీసీ పిలుపు మేరకు 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా టేకులపల్లిలో ఆజాదీ కా గౌరవ్ పాదయాత్ర భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు, కాంగ్రెస్ డిసిసి అధ్యక్షుడు పోదేం వీరయ్య ఆదివారం ప్రారంభించారు. గోల్యాతండా శ్రీ వైష్ణవి పెట్రోల్‌బంక్ దగ్గర నుండి బోడ్ సెంటర్ మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు కొనసాగింది. బోడ్ సెంటర్‌లో రాష్ట్ర పీసీసీ కార్యదర్శి భూక్య మంగీలాల్ నాయక్ కాంగ్రెస్ జిల్లా నాయకులు లక్కినేని సురేందర్‌రావులు మాట్లాడారు. కార్యక్రమంలో చీమల వెంకటేశ్వర్లు,భూక్య దళ్‌సింగ్‌నాయక్, భూక్య దేవ నాయక్, గుండా నరసింహారావు, యంపీటీసీ రామకృష్ణ, ఆకారపు స్వప్న, ఈసం శ్రీనివాసరావు, రెడ్యానాయక్, డానియల్,డాక్టర్ రవి, అర్జున్‌రావు, అజ్మీర సుక్యా, ఈశ్వర్‌గౌడ్, జాఫర్, వెంగళ్‌రావు యువకులు పాల్గొన్నారు.

## కోయగూడెం సింగరేణి ఆధ్వర్యంలో ముగ్గుల పోటిలు

టేకులపల్లి,ఆగస్టు 14 ప్రభాతవార్త:

హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సీ ఈ ఆర్ క్లబ్ టేకులపల్లి కాలనీలో అదివారం మహిళలకు,యువతులకు ముగ్గుల పోటీలను సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సినియర్ పర్సనల్ అధికారి పసునూరి కృష్ణ మాట్లాడారు. ముగ్గుల పోటీలను హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా నిర్వహించడం జరిగిందన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి ఇల్లందు ఏరియా సీ ఈ ఆర్ క్లబ్ జె కె కాలనీ నందు ఆగస్టు 15న నిర్వహించే స్వతంత్ర్య భారత వజ్రోత్సవా వేడుకలలో జీయం ఎం.షాలేము రాజు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయబడతాయని తెలిపారు.



## ఇల్లెందు డిఎస్‌పి ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డుకు ఎంపిక

ఇల్లెందు, ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి రమణమూర్తి ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయన ఎంపికను ప్రభుత్వం ప్రకటించింది. ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డు ఎంపిక పట్ల ఇల్లెందు పట్టణ ప్రముఖులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, సిబ్బంది డీఎస్‌పికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా శ్రావణమాస సందడి

టేకులపల్లి,ఆగస్టు 14 ప్రభాతవార్త:

బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని, ఆధ్యాత్మిక,భక్తితత్వాన్ని వెలువరిస్తోందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. అదివారం మండలంలోని టేకులపల్లిలోగల ముత్యాలమ్మ తల్లి భక్తులు బోనాల పండుగను అత్యంత భక్తిప్రవత్తులతో జరుపుకున్నారు. మహిళలు, చిన్నాపెద్ద తెడా లేకుండా సంప్రదాయ వస్త్రధారణతో బోనమెత్తిన భక్తజనంతో జిల్లా జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య తలపై బోనమెత్తుకొని ఊరేగింపుగా దప్పుల దరువులతో కనుల పండుగలా అలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. భక్తజన పరవశంతో ప్రజలు ఆనందోత్సహాల నడుమ ముత్యాలమ్మతల్లికి జెడ్పీచైర్మన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి అద్దంపట్లే



బోనాల సంబురాలు అంబరాన్నట్లుతున్నాయని అన్నారు. బోనాలు మత సామరస్యాన్ని చాటుతున్నాయని, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల వారు ఈ సంబురాల్లో పాల్గొని స్నేహభావాన్ని పెంపొంస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని బోనాల ఉత్సావాలను ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు. ప్రజలందరూ అమ్మవారి దీవెనలతో సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. మండలంలోని బిల్లుడుతండా, బోమ్మనపల్లి,సితారంపూరం, కోయగూడెం, ముత్యాలం పాడు, బోడు గ్రామాలలో బోనాలను జాతర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బోడ సరిత, బోడ నిరోష, ఉపసర్పంచ్ కటుకోజ్వాల సురేష్, వార్డు సభ్యులు, గ్రామపెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

నెక్కొండ, ఆగస్టు 14, ప్రభాతవార్త

మండలం లోని అలంకానిపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎడ్ల కృష్ణయ్య కుమార్తె కమటం స్వరూప అనా రోగ్యంతో మృతిచెందగా మాజీ ఎంపిపి గటికి అజయ్‌కుమార్ ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆయనవెంట పలువురు బిజెపి నాయకులు, పాల్గొన్నారు.

## నేరస్తులపై చట్టపరమైన చర్యలు తప్పవు

బచ్చన్నపేట, ఆగస్టు14, ప్రభాతవార్త:

సమాజంలో ప్రజలకు ఇబ్బంది కలిగించే వారికి చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ నవీన్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని స్థానికపోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లకు, నేరారోపణ ఉన్నవారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈసందర్భంగా సమాజపరంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు గురిచేసినా వారికి చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్ఐ సృజన్‌కుమార్, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతను నలుదిశలా చాటుదాం

శాయంపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త:

దేశభక్తి గుండెల్లో నింపుకుని జాతీయజెండాలను రెపరెపలాడిస్తూ జాతీయ సమైక్యతను దేశం నలుదిశలా చాటుదామని ఎస్ఐ ఇమ్మడి వీరభద్రరావు పిలుపునిచ్చారు. 75సంవత్సరాల స్వతంత్ర వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకుని దేశవ్యాప్తగా జరుపుకుంటున్న ఆజాది కా అమృత్ ఉత్సవాల్లో భాగంగా ఈనెల 16న మంగళవారం ఉదయం 11.30గంటలకు శాయంపేట మండల చౌరస్తాలో జాతీయ గీతాలాపన కార్యక్రమంను మండలస్థాయిలో నిర్వహించుటకు ప్రతీ పౌరుడు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు సహకరించాలన్నారు. ఈ జాతీయ గీతాలాపనను అన్ని గ్రామాల్లో ఒకేసమయంలో నిర్వహించాలని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, కులమతాలకు, పార్టీలకు అతీతంగా కేవలం గుండెనిండా దేశభక్తితో స్వతంత్ర పోరాటాల మహోజ్వల ఘటనలను స్మరించు కోవడానికి మాత్రమే పలు కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం నర్ణియం చిందన్నారు. ఇందుల్లో అన్ని వర్గాల వారు ప్రతీ పౌరుడు తాము ఉన్నచోటే ఆ గ్రామంలో జరిగే గీతాలాపన కార్యక్రమంలో పాల్గొని దేశభక్తిని చాటి విజయవంతం చేయాలని ఎస్ ఇమ్మడి వీరభద్రరావు కోరారు.

## దేశభక్తి మాటలతో కాదు గుండె నిండా నింపుకోవాలి

### సహస్త్ర సీమబల్ జవాన్ చీమల రాజ్‌కుమార్

వరంగల్, ఆగస్టు 14, ప్రభాతవార్త



దేశమే ఊపిరిగా దేశభక్తి ప్రాణంగా భావనే చీమల రాజ్‌కుమార్‌ను సహస్ర సీమాబల్‌జవాన్‌ను చేసింది. దేశ ప్రజలను రక్షించే అరుదైన అవకాశం దేశం కోసం ప్రాణ త్యాగం సైతం చేసే అవకాశం జవాన్‌కు మాత్రమే గౌరవం దక్కుతుంది. ఆదివారం 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల వేడుకల్లో భాగంగా ఢిల్లీలో రాష్ట్రపతి భవన్ వద్ద బందోబస్తు విభాగంలో విధులు నిర్వహిస్తున్న అరుదైన అవకాశం దక్కించుకున్నాడు.

# ఇష్టపడి పనిచేస్తే లక్ష్యాన్ని సాధించవచ్చు

<u>కారేపల్లి, ఆగష్టు 14, ప్రభాతవార్త</u>

అనుకున్న లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఇష్టపడి పనిచేస్తే ఎంతటి కార్యమైనా సాదించవచ్చని సింగరేణి ఎంపిడివో చంద్రశేఖర్ తెలిపారు స్వతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా ఆదివారం ఎంపిడివో కార్యాలయంలో సాంస్కఋతిక కార్యక్రమాలను నిర్వహించారు. కారేపల్లిలోగల కెజిబివి విదా ్యలయం వివిధ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులచే సాంస్కఋతి కార్యక్రమాలు నిర్వహించారు ప్రదానంగా దేశభక్తిని చాటే పాటలకు అనుగుణంగా నృత్యరూపంలో విద్యార్థినీలు





చేసిన నృత్యాలను ఆహుతులను విశేషంగా అలరించాయి. కొండాకోనల్లో, నేనే ఇండియన్, పాటలకు బాలికలు ప్రదర్శించిన డాన్స్‌లు విశేషంగా ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ విద్యార్థులలో తమ ప్రతిబను కనబరిచే క్రమంలో ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. కొద్ది సమయంలోనే ఈ కార ్యక్రమం ఏర్పాటుచేసిన విద్యార్థుల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుందన్నారు సాంస్కఋతిక కార్యక్రమాలలో పలువురి ప్రదర్శన గుర్తుండిపోయేలా తమలో కళను ప్రదర్శించినట్లు చెప్పారు స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో ప్రతి ఒక్కరిని బాగస్వామ్యం చేయడంతోపాటు జిల్లాలో విజయవంతంగా కార్యక్రమాల నిర్వహణ చేపడుతున్న జిల్లా కలెక్టర్‌ను అబినందించారు. 17న నిర్వహించే రక్తదాన శిబిరంలో యువకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విద్యార్థులు కృషి,పట్టుదల, శ్రమ, ఆత్మవిశ్వాసం అలవర్చుకుంటే ఉన్నతస్తానాన్ని పొందవచ్చున్నారు ఈ కార ్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోతు జగన్,



ఎంపివో రాజారావు, వైస్ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, చీమలపాడు సర్పంచ్ మాలోతు కిషోర్, మండల పంచాయతీ కార్యదర్శులు అధ్యక్షులు భూక్యా తిలక్‌కిషోర్, ఆఫీసు సిబ్బంది,పంచాయతీకార్యదర్శులు పాల్గొన్నారు.

# హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయండి

<u>వైరా,ఆగస్ట్14,ప్రభాతవార్త:</u>

తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్(ఇఫ్ట్యూ అనుబంధం) తెలంగాణ రాష్ట్ర మూడో మహాసభ సెప్టెంబర్4వ తారీఖు ఖమ్మం నగరంలో రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని ఇఫ్ట్యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఏ.వెంకన్న, హమాలీ సంఘం జిల్లా కార్యదర్శి డి.శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం వైరా విక్రమ్ భవన్‌లో ఖమ్మం జిల్లా హమాలీ మిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం కె.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏ వెంకన్న మాట్లాడుతూ తెలంగాణవ్యాప్తంగా 7లక్షల మంది హమాలీలు ప్రతిరోజు ఎగుమతి, దిగుమతి పనిచేస్తున్నారని వారికి సరి అయిన



భద్రత లేదని, చట్టబద్ధమైన హక్కులు లేక నిత్యం పని ప్రదేశాల్లో శ్రమదోపిడికి గురవుతున్నారని అన్నారు. ఈ సభలకు తెలంగాణవ్యాప్తంగా ఎన్నుకోబడిన 300 మంది ప్రతినిధులు వివిధ జిల్లాల నుండి పాల్గొంటున్నారని వారు చెప్పారు. ఎండకి ఎండుతూ వానకు తడుస్తూ పనిచేస్తున్న బరువులు మోసే హమాలీలకు కార్మిక చట్టాలను అమలు చేయడం లేదని వారు ఆరోపించారు. డి.శ్రీనివాసరావు మాట్లాడుతఊ హమాలీలకు ప్రావిడెంట్ ఫండ్, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. హమాలీలు తమ హక్కుల సాధన కోసం తమ పని భద్రత కోసం సెప్టెంబర్4వ తారీఖున ఖమ్మంలో జరిగే రాష్ట్ర సభలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటుందని వారు వివరించారు. ఈ సభలను ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం ప్రారంభిస్తారని చెప్పారు. ఈ సమావేశంలో హమాలీ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, కె.పుల్లారావు, కృష్ణ, సుధాకర్, డి.వెంకన్న, పటాస్ నాగుల్‌మీరా, డి.రమణ, టి.శ్రీను, బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా గురుకుల పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు

<u>వైరా,ఆగస్ట్14,ప్రభాతవార్త:</u>

స్వతంత్ర దినోత్సవంలో భాగంగా ఆదివారం వైరాలోని సాంఘిక గురుకుల పాఠశాలలో జరిగిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యారునదలు పలురకాల సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి అలరింపజేశారు. ఈ సందర్భంగా భారతదేశ స్వతంత్ర ఖ్యాతిని రకరకాల నృత్యాల రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, కమీషనర్ వెంకటపతిరాజు, వైస్ చైర్మన్



ముళ్ళపాటి సీతారాములు, ఎంపిపి పావని, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మద్, మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఎస్సై వీరప్రసాద్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌తో



పాటు పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైరా రిజర్వాయర్ వద్ద జాతీయ జెండాలతో మత్స్యకారుల ప్రదర్శన

<u>వైరా,ఆగస్ట్14,ప్రభాతవార్త:</u>

వైరా రిజర్వాయర్‌లో 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకుల సందర్భంగా మత్స్యకారులు జాతీయ జెండాలతో ప్రదర్శన నిర్వహించారు. రిజర్వాయర్‌లో చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు ఐక్యంగా రిజర్వాయర్‌లో తెడ్లపై జాతీయ జెండాతో ప్రదర్శన నిర్వహించారు.

ఈ సందర్భంగా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు రహీం మాట్లాడుతూ 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలు ప్రతిఒక్కరూ ఘనంగా నిర్వహించాలని కోరారు. మహానీయుల పోరాట ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని, ప్రతిఒక్కరూ జాతీయ పతాకాన్ని జెండాను గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం నిర్వాహకులు, మత్స్యకారులు పాల్గొన్నారు.






## కోటమైసమ్మ ప్రాంగణంలో జాతీయజెండాల పంపిణీ



<u>కారేపల్లి, ఆగష్టు 14, ప్రభాతవార్త</u>

భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్బంగా నిర్వహిస్తున్న ఆజాదీకా అమృత్ మహోత్సవంలో బాగంగా కోటమైసమ్మ దేవస్తానంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఆదేశానుసారం జాతీయ జెండాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ తండా సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్, కార్యనిర్వహణాధికారి వేణుగోపాలాచార్యులు, సిబ్బంది మూడు మోహన్, పూజారులు పాల్గొన్నారు.

## ఉసిరికాయలపల్లిలో ముత్యాలమ్మ బోనాలు



<u>కారేపల్లి, ఆగష్టు 14, ప్రభాతవార్త</u>

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లిలో ఆదివారం అత్యంత ఉత్సాహంగా శ్రావణమాసపు ముత్యాలమ్మ బోనాలను నిర్వహించారు బారీ సంఖ్యలో మహిళలు బోనాలను ఎత్తుకుని ప్రధానవీధుల్లో సాంప్రదాయసిద్దంగా ఊరేగింపుతో కోటమైసమ్మ ఆలయం వద్ద గల ముత్యాలమ్మ గుడికి చేరుకున్నారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమాలలో ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోతు బన్సీలాల్, జాల సాంబ, మూడు మోహన్, రెడ్డబోయిన తిరుపతిరావు, పచ్చిపాల సైదులు, ఎంపిటిసి మూడు జ్యోతి, గడ్డం పెదబక్కయ్య, కొమ్ము వెంకన్న, మండల వెంకన్న, పోతురాజు పాల్గొన్నారు.

## గన్నవరంలో స్కూల్ యూనిఫామ్ పంపిణీ



<u>వైరారూరల్,ఆగస్ట్14,ప్రభాతవార్త:</u>

వైరా మండలం గన్నవరం జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది. పాఠశాలలోనఇ బాలికలకు స్కూల్ యూనిఫామ్ ఇవ్వడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సైదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపిటిసి సౌజన్య, ఉపాధ్యాయులు యోహాన్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

# జాతీయ బిసి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం



**కల్లూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త**

జాతీయ బిసి సంక్షేమ సంఘం మండల పరిధిలోని రఘునాథబంజర గ్రామ శాఖ అధ్యక్షుడిగా బండి వెంకట నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా బట్టు బాలకృష్ణ యాదవ్‌లు నియామక పత్రాలు అందుకున్నారు. ఆదివారం సత్తుపల్లిలోని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఈ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఆ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణవరపు శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొని, నియోజకవర్గ అధ్యక్షులు దుస్సా వెంకటేశ్వర్లుతో కలిసి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా నియమించిన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నా రా య ణ వ ర ప్ర శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు దుస్సా వెంకటేశ్వర్లు, కల్లూరు మండల అధ్యక్షులు లింగనబోయిన పుల్లారావు, కల్లూరు ప్రధాన కార్యదర్శి మేడేపల్లి వెంకటాచారిలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ కమిటీ ఉపాధ్యక్షులుగా రావుల రామకృష్ణ, ప్రచార కార్యదర్శిగా కంభంపాటి శివకుమార్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల అధ్యక్షులు పామర్తి నాగేశ్వరరావు, సత్తుపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొనసాకల శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శ్రీనివాస్, యువకులు మీసాల హర్షవర్ధన్, తల్లాడ సతీష్

## దళిత పంచాయతీ కార్యదర్శిపై దాడిని ఖండిస్తున్నాం

-ఎమ్మెర్పీ నాయకులు గంగారపు శ్రీనివాస్



**ధర్మసాగర్, ఆగష్టు 14, ప్రభాతవార్త**

మండలంలోని దేవునూర్ గ్రామంలో శనివారం పంచాయితీ కార్యదర్శి జాన్‌పాల్‌పై కారోబార్ వాజిద్ అతని అనుచరులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెర్పీ, ఎమ్మార్పిఎస్ నాయకులు గంగారపు శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక దళిత కార్యదర్శి తన విధులు నిర్వహిస్తుండగా కారోబార్ వాజిద్ అతను అనుచరులు దాడి చేయడం సరైన విధానం కాదన్నారు. నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శిపై కావల్సుకొని దాడికి పాల్పడడం సిగ్గుచేటని వాఖ్యానించారు. ఇట్టి విషయంపై సంబంధిత అధికారులు, స్థానిక పోలీసులు విచారణ చేసి దాడి చేసిన గుండాలపైకేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోసారి ఉద్యోగస్థులపై ఇలాంటి సంఘటనలు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల ఇంచార్జ్ బొడ్డు శాంతి సాగర్, ప్రతాప్, కొట్టే శివ, కళ్యాణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాట యోధుల బలిదానాల చిరస్మరణీయం

-వరంగల్ తూర్పు బీజేపి ఇంచార్జ్ కుసుమ సతీష్ బాబు



**వరంగల్, ఆగష్టు 14, ప్రభాతవార్త**

భారతదేశ స్వాతంత్ర్య పోరాట సమరయోధుల బలిదానాల ఫలితమే ప్రస్తుత స్వేచ్ఛా జీవితం జీవిస్తున్నామని వరంగల్ తూర్పు బీజేపి ఇంచార్జ్ కుసుమ సతీష్ బాబు అన్నారు. భారతదేశప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు కులాలకు మతాలకు, పార్టీలకు, జాతి బేధం లేకుండా దేశమంతా నిర్వహిస్తున్న 75వ సవ్తంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా ఆదివారం కేసుమ సతీష్ బాబు ఆధ్వర్యంలో నగరంలోని సర్దార్ వల్లాభాయ్ పటేల్, మహాత్మగాంది, బాబాసాహెబ్ అంబేద్కర్, లోకమాన్య తిలక్ మహానుభావుల విగ్రహాలను శుద్ధి చేసి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల బలిదానాలు చిరస్మరణీయమని వారి పోరాట ఫలితంగా ప్రస్తుతం దేశంలో స్వేచ్ఛా జీవితం గడుపుతున్నామని అన్నారు. వజ్రోత్సవాల సందర్భంగా మహనీయులకు సేవ చేసే భాగ్యం రావడం అదృష్టమని వారి స్ఫూర్తితో ప్రతి ఒక్క భారతీయుడు ముఖ్యంగా యువత దేశ భక్తిని గుండెల్లో భద్రపరుచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంచుకున్నపుడే దేశరక్షణ, అభివృద్ధి సాధ్యమని, ఐక్యతతోనే దేశానికి నిజమైన రక్షణ అని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు, బీజేపి తూర్పు కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**కల్లూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం ముత్యాలమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం ఉపవాసాలతో నూతన వస్త్రాలు ధరించి, కుటుంబ సమేతంగా ముత్యాలమ్మ దేవాలయంలో బోనాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన దంపతులు మొక్కులు తీర్చుకున్నారు. కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండి, చిన్నకోరుకొండి, చెన్నూరు, లింగాల, వాచ్యానాయక్ తండా, కల్లూరు, పేరువంచ, బత్తులపల్లి తదితర గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అర్చకులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో అన్నదానం



**పెనుబల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త ::**

మండల పరిధిలోని వియం. బంజర్ గ్రామపంచాయితీ పరిధిలో గల శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం నందు ఆదివారం భూమి డెవలపర్స్ చైర్మన్ వంగా రవిశంకర్ జన్మదినం సందర్భంగా ఎంపిటిసి వంగా ఝాన్సీ నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా పంతులి, కల్లూరు సిడిసి చైర్మన్ ముక్కెర భూపాల్‌రెడ్డి, నాగుబండి శ్రీనివాసరావు, నీలాద్రీశ్వర ఆలయ డైరెక్టర్ వంగా సురేష్ (చిన్నపండు), ఆచంటి శ్రీనివాసరావు, టీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రసాద్, మల్లెల శ్రీనివాసరావు, వంగా ఉదయ్‌కుమార్, పెనుబల్లి మండల యూత్ ప్రధాన కార్యదర్శి వంగా నిరంజన్ గౌడ్, గ్రామపంచాయితీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పరకాలలో ఘనంగా పోచమ్మ బోనాలు

**పరకాల, ఆగస్టు 14, ప్రభాతవార్త**

పోచమ్మ బోనాల ఉత్సవాలు విశ్వబ్రాహ్మణులసంఘం ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి.తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు, ఆడపడుచులు బోనమెత్తి ఊరిగింపు నిర్వహించారు. బోనాల ఊరేగింపులో డప్పు చప్పుళ్లు, డోలు వాయిద్యాల నడుమ శివస్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, యువకులు, పిల్లల కేరింతలు చూపరులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పట్టణంలో పండగ వాతావరణం నెలకొంది. పోచమ్మ అమ్మవారికి భక్తి శ్రద్దలతో భక్తులు పూజలు నిర్వహించి దీప, దూప నైవేద్యాలు సమర్పిం చారు. కోరిన కోర్కెలు తీర్చాలని అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు.




## ముత్యాలమ్మకు బోనం ఎత్తిన మహిళలు



**తల్లాడ, ఆగష్టు 14, ప్రభాతవార్త**

తల్లాడ మండలం రామానుజవరంలో శ్రావణమాసాన్ని పురస్కరించు కుని ఆదివారం బొడ్రాయికు ,ముత్యాలమ్మకు బోనాలు సమర్పించారు. మేళతాళాలతో ఎద్దుల ప్రభతో గ్రామ మొత్తం ఊరేగింపుగా కలియ తిరుగుతూ అమ్మవారికి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరు పాడిపంటలతో సుఖసంతోషాలతో కలసిమెలసి ఉండాలని కోరుకుకున్నారు. అనంతరం అమ్మవారికి నైవ్యేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## ఎల్‌హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో జెండా పండుగ

**తల్లాడ, ఆగష్టు 14, ప్రబాతవార్త**

తల్లాడ మండల కేంద్రంలోని రంగంబంజరలో నంగారా భేరీ లంబాడా



హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అద్యక్షులు ధర్మసోతు దశరథ్ నాయక్, లంబాడీల సాంప్రదాయ ప్రకారంగా శ్రీశ్రీ సత్ సేవాలాల్ మహారాజ్ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ముందుగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరణ చేసారు. సేవాలాల్ మహారాజ్‌ను పూజించి ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పంటాలని తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, కరోనా మహమ్మారి పోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అద్యక్షులు దర్మసోత్ దశరథ్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు సతీష్‌నాయక్,రామనాయక్, శ్రీనునాయక్, సైదా నాయక్, నవీన్ నాయక్, దోలినాయక్, స్వాతిబాయ్, సిందుబాయ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ముస్లింల భారీ ర్యాలీ



**తల్లాడ, ఆగష్టు 14,ప్రబాతవార్త**

మండల కేంద్రమైన తల్లాడలో వజ్రోత్సవాలను పురస్కరించుకుని ముస్లిం సోదరులు జెండాలు చేతపట్టుకుని ర్యాలీ నిర్వహించి నినాదాలు చేసారు. హిందూ ముస్లిం బాయిబాయి అని, బారత్ మాతాకీ జై అంటూ మసీదు వద్ద నుండి ప్రారంభమైన ర్యాలీ రింగ్‌రోడ్ సెంటర్ నుండి పోలీస్‌స్టేషన్ మీదుగా హెచ్‌పి బంక్ వరకు తిరంగా జెండాలు చేతపట్టుకుని నినాదాలు చేసారు. దాదాపు 400 మందికి పైగా మహిళలు, యువకులు కలసి వర్షం సైతం లెక్కచేయకుండా ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో షేక్ ఈసు, షేక్ మదార్,షేక్ గాలిబ్, షేక్ రసూల్ మియా, షేక్ గపూర్, ఎండి బాబు, షరీఫ్, షేక్ దాదా, ఎస్‌కె సిలార్, ఎస్‌కె అక్బర్, పాల్గొన్నారు.

## ఐఎంఏ మెడికల్ విద్యార్థుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు

### ఫ్రీడం రన్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన నగర మేయర్ గుండు సుధారాణి



**పోచమ్మమైదానం, ప్రభాతవార్త**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం స్వాతంత్ర్య భాతర వజ్రోత్స వాలను పురస్కరించుకొని కాకతీయ మెడికల్ కాలేజీ నుంచి పబ్లిక్ గార్డెన్ వరకు ఐఎంఏ, మెడికల్ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీడమ్ ర్యాలీ కార్యక్రమాన్ని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి జెండా ఊపి ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను త్యాగం చేశారని ఆ మహానీయులను మర్చిపోకుండా వారిని స్మరించుకుంటూ ఈ వజ్రోత్స వ వేడుకలను విజయవంతం చేయాలని, ప్రతి ఇంటిపై జెండా ఎగురవేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నల్ల సురేందర్‌రెడ్డి, వరంగల్ బ్రాంచ్ కార్యదర్శి డాక్టర్ నాగార్జున రెడ్డి, కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్, ఐఎంఏ ప్రతినిధులు డాక్టర్ బందెల మోహన్ రావు, డాక్టర్ పిల్లి సాంబశివరావు, డాక్టర్ అశోక్ రెడ్డి, డాక్టర్ మల్లేశం, కేఎంసీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ తుమ్మ ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ నాగేంద్ర బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజమణి, మెడికల్ నర్సింగ్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కమేళాను తనిఖీ చేసిన మేయర్ గుండు సుధారాణి



**వరంగల్, ఆగష్టు 14, ప్రభాతవార్త**
వరంగల్ నగరంలోని లక్ష్మీపూర్‌లో గల కమేళాను వరంగల్ నగరమేయర్ గుండు సుధారాణి ఆదివారం ఆకస్మిక తనిఖీ చేసి జంతు వధ రిజిస్టర్లను పరిశీలించారు. వధించే జంతువులకు ధృవీకరణ సిక్కా ఖచ్చితంగా (స్టాంప్) వేసిన తదుపరి వధించాలని, సంబంధిత అధికారులు నిత్య పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆరోగ్యంగా ఉన్న జీవాల మాంసాన్నే విక్రయించాలని, ఇతర ప్రాంతాల్లో జంతువులను వదించిన మాంసాన్ని అమ్మితే జరిమానాలు విధించాలని అవసరం అయితే శాఖాపరమైన కేసులు నమోదు చేయలని హెచ్చరించారు. కమేళా పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉండేలాచూడాలని స్థానిక కార్పోరేషన్ సిబ్బందికి సూచించారు.

## ప్రతి ఒక్క భారతీయుడు దేశభక్తిని గుండెలో నింపుకోవాలి

### ఇంతేజార్ ఇన్స్పెక్టర్ డి.మల్లేశ్ యాదవ్

### వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.బాబులాల్

**వరంగల్ క్రైం, ఆగష్టు 14, ప్రభాతవార్త**
ప్రతి ఒక్క భారతీయ యువత ప్రజలు దేశభక్తిని గుండెల్లో నిలుపుకోవాలని ఇంతేజార్ ఇన్స్పెక్టర్ డి.మల్లేష్ యాదవ్ వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.బాబులాల్అన్నారు. ఆజాదీకా అమృత్‌మహోత్స వ్ వజ్రోత్స వాల్లో భాగంగా ఆదివారం పోచమ్మమైదాన్ సిగ్నల్ వద్ద వాహనదారులు, ప్రయాణికులను నిలిపి జాతీయ గీతాన్ని ఆలపించి దేశ భక్తిని పెంపొందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఇచ్చిన పిలుపు మేరకు స్వచ్ఛందంగా ప్రయాణికులు వాహనదారులు వచ్చి జాతీయ గీతాన్ని ఆలపించి వారి దేశభక్తిని చాటడం అభినందనీయమన్నారు. వజ్రోత్స వాల్లో భాగంగా జాతీయ జెండ విషయంలో గౌరవ మర్యాదలను ఆచరించాలన్నారు. ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా చట్ట ప్రకారం జెండాలోని కాషాయవర్ణం పైకి వచ్చేలా జెండాను ఎగరవేయాలని వీధుల్లో ఎగరవేసేటప్పుడు జాతీయ జెండాకు సమానంగా ఎత్తులో గాని ఏ విధమైన ఇతర జెండాలు ఉండకూడదు జాగ్రత్త వహించాలని జాతీయ జెండా మీద ఏ విధమైన వ్రాతలు సంతకాలు ఉండకుండా చూసుకోవాలన్నారు. జెండాను ఇష్టం వచ్చినట్లు మలవటం నలపటం చేయకుండా, జెండాను ఎప్పుడూ నిలువుగానే ఎగరేయాలని అడ్డదిడ్డంగా కర్రలకు విద్యుత్ స్థంబాలకు కట్టకూడదని, ఉద్దేశపూర్వకంగా జెండాను అగౌరవపర్చడం చట్ట ప్రకారం నేరమన్నారు. నగర పౌరులంతా ఈ విషయాలను గుర్తు పెట్టుకోవాలని జెండా పండగను బాధ్యతతో సంతోషంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న మేయర్



**మామునూర్, ఆగష్టు 14, ప్రభాతవార్త**
ఖిలావరంగల్ మండలం రంగశాయిపేటలో ఆదివారం ఆర్టీవో ఆఫీసర్ టీచర్స్ కాలనీలో గోర్ బంజార సంఘం వారి ఆధ్వర్యంలో జరిగిన తీజ్ ఉత్స వాల్లో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం గిరిజన సంస్కృతికి ప్రతీకగా నిలుస్తున్న గిరిజన జీవన శైలిని సాంప్రదాయాలను విలువలను తీజ్ ఉత్స వాల రూపంలో సమాజానికి సాటి చెప్తున్న ఇలాంటి ఉత్స వాలలో మీ అందరి సమక్షంలో పాల్గొనడం సంతోషంగా ఉందని నగర మేయర్ గుండు సుధారాణి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్, గోర్ బంజార సంఘం గౌరవ అధ్యక్షులు గుగులోతు రామునాయక్, అధ్యక్షులు అజ్మీరా హరిసింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి గుగులోతు విజయ్ నాయక్, కోశాధికారి ధరావత్ నాయక్, బానోతు వెంకన్న నాయక్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పోచమ్మ బోనాలు, తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరూరి

**మామునూర్, ఆగష్టు 14, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్43వ డివిజన్‌లోని రామ్‌గోపాలపురంలో జరిగిన పోచమ్మ బోనాలకు ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేష్ హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం టీచర్స్ కాలనీలోని తీజ్ పండుగ ఉత్స వాల్లో పాలొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్, టీఆర్ఎస్ నాయకులు డివిజన్ అధ్యక్షులు అక్కపల్లి స్పందన్ గౌడ్ కార్యదర్శి నోముల హనుమాన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పోషణ సదానందం, డివిజన్ నాయకులు దోమ రమేష్, పీఏసీ డైరెక్టర్ నోముల షణ్ముఖ రెడ్డి, మైనార్టీ డివిజన్ నాయకులు ఎండీ జాఫర్, డివిజన్ యూత్ అధ్యక్షులు జన్ను భరత్, స్థానిక నాయకులు, ప్రజలు మహిళలు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**భీమదేవరపల్లి, ఆగష్టు 14, ప్రభాతవార్త**
మేజర్ గ్రామపంచాయితీ ముల్కనూర్‌లో మృతుల కుటుంబాలనుమాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గుడికందుల అశోక్, గొల్లపల్లి వీరభద్రయ్య, బండారి మల్లేశం మృతికి సంబంధించిన కుటుంబ సభ్యులను తెలుసుకుని పరామర్శించి అండగా ఉన్నాని మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి ధైర్యాన్నిచ్చి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంగ రామచంద్రం గుడికందుల శంకరయ్య దొంగల చిన్న వెంకటరాజు కూకట్ల రాజయ్య ఆదరి రవి కొడకండ్ల సుదర్శన్ రెడ్డి గుడికందుల మోహన్ పాల్గొన్నారు.

## కార్యకర్తలే టీఆర్ఎస్ బలం... వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటాం



### ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**ఖిలావరంగల్, ఆగష్టు 14, ప్రభాతవార్త**
37వ డివిజన్ బుడిగజంగాల కాలనీ, మొయిన్‌పుర కాలనీలలో బీజేపీ, ఇతర పార్టీలకు చెందిన యువకులు స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్, టీఆర్ఎస్ నాయకులు ఫిరోజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ వరంగల్‌ను అభివృద్ధి చేసింది టీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని అన్నారు. టీఆర్ఎస్ పాలనలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మంత్రి కేటీఆర్ మార్గనిర్దేశనంలో నియోజకవర్గం అద్భుతంగా ప్రగతి సాధిస్తుందన్నారు. ప్రభుత్వం లబ్ధిదారులకు కొత్త పించన్లు త్వరలో అందజేయనుందన్నారు. స్థానికంగా ఉన్న మారమ్మ గుడి నిర్మాణం చేపట్టబోతున్నామని, టీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధిని చూసి యువత పార్టీలో చేరుతున్నారని, ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. బుడిగజంగాల, మొయిన్‌పుర యూత్ 50 మంది పార్టీలో చేరారు అనంతరం కాలనీలో ఐమాస్ట్ లైట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు సంగరబోయిన విజయ్,, స్థానిక నాయకులు పస్తాం బిక్షపతి, తూర్పాటి రాజారాం, ఎల్లయ్య, చంద్రయ్య, సంపత్, ఏలియా, డివిజన్ యూత్ ప్రెసిడెంట్ నలిగంటి అభిషేక్, చిన్నీ ఎల్లయ్య చంద్రయ్య హరినాథ్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు బస్సుల దోపీడీ

- చర్ల టూ హైద్రాబాద్ (అట్‌దిరేట్) రూ.1200
- ఏజెన్సీ వాసులను దోచుకుంటున్న ప్రైవేటు బస్సుల యాజమాన్యం
- వికెండ్‌లో భారీగా చార్జీలు వసూలు
-ప్రైవేటు దోపిడీకి అడ్డుకట్ట వేసే నాధుడే లేడా ...?
- చర్ల - హైద్రాబాద్ ఆర్టీసీ బస్సు నడపాలి







**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
ఏజెన్సీ వాసులను దోచుకుంటూ వారి యొక్క రక్తాన్ని జలగళ్ళ తోడేస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యానికి అడ్డుకట్ట వేసే నాధుడే లేడా అంటూ ఏజెన్సీ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. భద్రాచలం డివిజన్‌లోని ఏజెన్సీ ప్రాంతమైన చర్ల, దుమ్ముగూడెం మండలాల నుండి అనేక మంది ప్రజలు, విద్యార్థులు నిత్యం తెలంగాణ రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌కు వివిధ పనుల నిమిత్తం వెళ్తుంటారు. దీనిని ఆసరా చేసుకుని కొంతమంది ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యం వారంతపు సెలవుల్లో రూ.900ల నుండి రూ.1200ల వరకు ప్రయాణికుల వద్ద నుండి ముక్కుపిండి ఛార్జీలు వసూలు చేస్తున్నారు. దీంతో ఏజెన్సీ ప్రాంత వాసుల కష్టాన్ని జలగళ్ళ పీలుస్తూ దోపిడీ చేస్తున్నారు. గతంలో ఆర్టీసీ అధికారులు వాజేడు నుండి కూకట్‌పల్లి వరకు నిత్యం ఆర్టీసీ సర్వీసును నడిపేవారు. వెంకటాపురం, వాజేడుకు మధ్య గోదావరి నదిపై బ్రిడ్జి నిర్మించడంతో వాజేడు, వెంకటాపురం వాసులు ఆ బ్రిడ్జి మీదుగా వరంగల్, హైద్రాబాద్ వెళ్తున్నారు. దీంతో ఆర్టీసీ అధికారులు వాజేడు, కూకట్‌పల్లి సర్వీసును రద్దు చేశారు. దీనినే ఆసరాగా చేసుకుని కొంతమంది ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యం చర్ల నుండి హైద్రాబాద్‌కు బస్సు సర్వీసులు నడుపుతున్నారు. ఆర్టీసీ బస్సును రద్దు చేయడంతో గత్యంతరం లేని ప్రయాణికులు ఆ ప్రైవేటు బస్సులను ఆశ్రయిస్తూ తమ పనుల నిమిత్తం హైద్రాబాద్ వెళ్తున్నారు. ఇదే అదునుగా భావించిన ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యం ఇష్టానురీతిగా చార్జీలను పెంచి ప్రయాణికుల వద్ద సొమ్ము దోచుకుంటున్నారు. దీనికి అడ్డుకట్ట వేయాలని ఈ ప్రాంత వాసులు ప్రభుత్వ అధికారులకు ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తున్నాయి.

**-చర్ల నుండి నాలుగు ప్రైవేటు బస్సులు**

ఒక పక్క సర్వీసు లేక ఆర్టీసీ బస్సును బస్సు సర్వీసు రద్దు చేశామని ఆర్టీసీ అధికారులు చెప్తుండగా మరో పక్క ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యం నాలుగు బస్సులను చర్ల నుండి హైద్రాబాద్‌కు నడుస్తున్నాయంటే సర్వీసు ఉన్నాట్టా ..? లేనట్టా ..? అనేది ఆర్టీసీ అధికారులు ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉంది. నిత్యం నాలుగు ప్రైవేటు బస్సు సర్వీసులు చర్ల నుండి భద్రాచలం తిరుగుతుండడంతో ఆర్టీసీ బస్సు లేక గత్యంతరం లేని పరిస్థితిల్లో కుటుంబసభ్యులతో వెళ్తున్న ప్రయాణికులు ప్రైవేటు బస్సును ఆశ్రయించాల్సి వస్తుంది. ఈ రూట్‌లో ఆర్టీసీ బస్సు సర్వీసును పునఃరుద్ధరించాలని, ప్రైవేటు బస్సు యాజమాన్యాల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ఈ ప్రాంత వాసులు కోరుకుంటున్నారు.

**-చార్జీలలో వ్యత్యాసం**

ఆర్టీసీ బస్ చార్జీలకు ప్రైవేటు, ప్రైవేటు బస్సు ట్రావెల్స్ చార్జీలకు వ్యత్యాసం చూస్తే సామాన్యుడికి కళ్ళు తిరగక మానదు. భద్రాచలం నుండి హైద్రాబాద్ వెళ్ళుటకు ఆర్టీసీ బస్సు సర్వీసులో రూ.400లు వసూలు చేస్తుండగా అదే ప్రైవేటు ట్రావెల్స్‌లో సుమారు రూ.900లు వసూలు చేయడం ఎంతో వ్యత్యాసం కనపడుతుంది. ఆర్టీసీ గరుడ బస్సులో రూ.700లు హైద్రాబాద్‌కు చార్జీ ఉండగా ప్రైవేటు ట్రావెల్స్‌లో రూ.1200ల వరకు వసూలు చేస్తున్నారు. దీంతో ఏజెన్సీ వాసుల జేబు నుండి ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యం ఎంత డబ్బులు కొళ్ళకొడుతుందో దీనిని బట్టి అర్థం అవుతుంది.

**-సర్వీసు పునఃరుద్ధరణకు పరిశీలన చేస్తాం**

**- భద్రాచలం డిపో మేనేజర్ రామారావు**

గతంలో చర్ల నుండి హైద్రాబాద్ వరకు ఆర్టీసీ బస్సు సర్వీసును నడిపామని కానీ ప్రయాణికులు లేకపోవడం వలన సర్వీసును రద్దు చేయాల్సి వచ్చిందని, తిరిగి ఆ రూట్‌లో బస్సు సర్వీసును నడిపేందుకు ఆలోచన చేస్తామని భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ రామారావు ప్రభాతవార్తకు తెలిపారు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**కొత్తగూడెం, ఆగష్టు 14 - ప్రభాతవార్త:**



స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించు కొని సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఎన్‌కే నగర్‌లోని కమ్మవారి కల్యాణ మంటపంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని డీపీఆర్వో శ్రీనివాసరావు ప్రారంభించారు. కళాకారులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను, స్వతంత్ర సమరయోధుల త్యాగాలను కళాకారులు నృత్యాల ద్వారా ప్రదర్శన చేయడం పట్ల అభినందించారు. కళలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనిని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం కళాకారులను సముచితంగా గౌరవిస్తూ వారికి అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. తెలంగాణ సాంస్కృతిక కళా వైభవాన్ని చాటేలా కళాకారులు ఆకట్టుకునే రీతిలో ప్రదర్శనలు చేశారని, ప్రతీ ఒక్కరినీ పేరుపేరును అభినందించారు. జెడ్పీ సీఈవో విద్యాలత, ఎంపీపీ శాంతి, తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపీడీవో రమేష్, ఎంపీవో సత్య నారాయణ, పాల్గొన్నారు.

# కనువిందు చేసిన బాణసంచా

**కొత్తగూడెం, ఆగష్టు 14 - ప్రభాతవార్త:**
స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో రంగురంగుల బాణసంచాలను పేల్చారు. ఈ బాణసంచా ప్రదర్శనను విద్యార్థులు, స్థానికులతో కలిసి కలెక్టర్ అనుదీప్ వీక్షించారు. స్థానికులు పెద్ద ఎత్తున తరలి వచ్చి బాణసంచా కార్యక్రమాన్ని తిలకించారు. బాణసంచా ప్రదర్శన మిరుమిట్లు గొలిపేలా సాగింది. వివిధ రంగులతో కూడిన తారాజువ్వలు పట్టణ ప్రజలను కనువిందు చేశాయి. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, ఎస్పీ వినీత్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సింగరేని డైరెక్టర్ (పా) బలరాంలు పాల్గొన్నారు.











